
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 సంచిక: 148 హైదరాబాద్ గురువారం 08 -02 - 2024 పేజీలు: 8 రూ.4/-






## ఒడిశాలో బిజెపి, బిజెడి భాగస్వామ్యం

- ప్రజల శ్రేయస్సు కోసం వాటిని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది - రౌర్కెలాలో రాహుల్ గాంధీ

**తెలంగాణ వీణ/రౌర్కెలా :** ఒడిశాలో బిజెపి, బిజెడి 'భాగస్వామ్యం' కుదుర్చు కున్నాయని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం వాటిని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని రాహుల్ తెలిపారు. రాహుల్ రౌర్కెలాలో తన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'ను తిరిగి ప్రారం భించారు. ఈ సందర్భంగ జరిగిన ఒక సభలో రాహుల్ సంక్షిప్త ంగా ప్రసంగిస్తూ, 'మీకు తెలిసినట్లుగా ఒడిశాలో నవీన్ పట్నా యక్, నరేంద్ర మోడీ భాగస్వామ్య ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. వారు ఇద్దరూ చేతులు కలిపారు. వారు కలసి పని చేస్తున్నారు.బిజెపికి బిజెడి మద్దతు ఇస్తుండడాన్ని పార్లమెంట్‌లో గమనిస్తున్నాను. బిజెపి ప్రేరణపై బిజెడి వ్యక్తులు మమ్మల్ని వేధిస్తు న్నారు' అని ఆరోపించారు. ఒడిశా ప్రజల కోసం బిజెడి, బిజెపి కూటమిని వ్యతిరేకిస్తున్నది కాంగ్రెస్ ఒక్కటేనని ఆయన చెప్పారు. 'విద్వేష విపణిలో ప్రేమ దుకాణం ప్రారంభించేందుకు నేను ఒడిశాకు వచ్చాను' అని రాహుల్ చెప్పారు.

వివరాలు 2లో




## హైదరాబాద్‌లో కొత్తగా డ్రోన్ పోర్ట్

**తెలంగాణ వీణ/హైదరాబాద్**

ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ)తో తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ డ్రోన్ పైలెట్లకు అధునాతన శిక్షణపై అవగాహన ఒప్పందం చేసుకుంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ సమక్షంలో తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సీఈవో ఎస్ఎన్‌రెడ్డి, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ ప్రకాష్ చౌహన్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజుతో పాటు ఎన్ఆర్ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ మురళీ కృష్ణతో పాటు అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా డ్రోన్ పైలెటింగ్, డ్రోన్ డేటా మేనేజ్ మెంట్, డేటా అనాలసిస్ పై ట్రైనింగ్ నిర్వహిస్తారు. ఎన్ఆర్ఎస్సీ శాస్త్రవేత్తలకు, అకాడమీలో శిక్షణ పొందుతున్న డ్రోన్ పైలెట్లకు డేటా అనాలసిస్, డేటా ప్రాసెసింగ్, మ్యాపింగ్ పై 15 రోజుల శిక్షణ కోర్సులు నిర్వహిస్తారు. అన్ని రంగాల్లో డ్రోన్ల వినియోగం పెరిగిపోయిందని, పొలాల్లో ఎరువులు, పురుగు మందులను చల్లేందుకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారని, కొన్ని చోట్ల స్వయం సహాయక సంఘాలు డ్రోన్లను ఉపాధి మార్గంగా ఎంచుకున్నారని అధికారులు వివరించారు. ఉన్నత స్థాయి నుంచి తహసీల్దార్ల స్థాయి వరకు ప్రభుత్వ అధికారులకు కూడా డ్రోన్లపై అవగాహన కల్పించేందుకు శిక్షణను ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. దేశంలోనే వినూత్నంగా తెలంగాణ ఈ శిక్షణ కోర్సు నిర్వహి స్తోందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందించినందుకు సిఎంను వారు అభినందించారు. శాటిలైట్, రిమోట్ సెన్సింగ్, అంతరిక్ష వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్ఆర్ఎస్సీ డ్రోన్ టెక్నాలజీని మరింత సాంకేతికంగా వినియోగించుకునేందుకు ఈ శిక్షణలో భాగస్వామ్యం పంచుకుంటుందన్నారు. దేశంలో 12 సార్లు బెస్ట్ ఏవియేషన్ అవార్డును అందుకున్న తెలంగాణ ఏవియేషన్ అకాడమీ సేవలను ఆయన ప్రశంసించారు. ప్రస్తుతం ఎయిర్ పోర్ట్‌లోనే డ్రోన్ పైలెట్లకు శిక్షణనిస్తున్నామని, అక్కడున్న రద్దీ దృష్ట్యా హైదరాబాద్ పరిసరాల్లో ప్రత్యేకంగా డ్రోన్ పైలెట్ల శిక్షణకు స్థలం కేటాయించాలని ఏవియేషన్ అకాడమీ అధికారులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి డ్రోన్ పోర్టు ఏర్పాటుకు ఎంత స్థలం అవసరం ఏమేం నిర్మాణాలు చేపడుతారని ఆరా తీశారు. పైలెట్ల శిక్షణతో పాటు డ్రోన్ల తయారీ కంపెనీలు తమ ట్రయల్స్ నిర్వహించుకునేందుకు డ్రోన్ పోర్టు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. డ్రోన్ పోర్టుకు అవసరమైన 20 ఎకరాల స్థలం ఫార్మా సిటీ వైపున ఉన్న స్థలాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించారు. ఏవియేషన్ నిబంధ నల ప్రకారం అభ్యంతరం లేని జోన్‌లో ఈ స్థలం కేటాయించాలని సూచించారు. హైదరాబాద్ పరిసరాల్లో డ్రోన్ పోర్ట్ ఏర్పాటు చేసేం దుకు ప్లాన్ చేయాలన్నారు.వరంగల్ ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణకు తగిన చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు.పాడైన పాత రన్-వేలను కొత్తగా నిర్మించటంతో పాటు అక్కడి నుంచి కమర్షియల్ ఆపరేషన్స్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని సూచించారు. అడ్డంకులేమైనా ఉంటే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగూడెం, భద్రాచలం పరిసర ప్రాంతంలోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు అను వుగా ఉంటుందని, అక్కడున్నఅవకాశాలను పరిశీలించి ఎయిర్ పోర్టు అథారిటీతో సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు.

## బిజెపికి బాబూమోహన్ రాజీనామా



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు మాజీ మంత్రి, ప్రముఖ నటుడు బాబు మోహన్ భారతీయ జనతా పార్టీకి (బిజెపి) రాజీనామా చేశారు. బాబూ మోహన్ 2018, 2023లో ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున పోటీ చేశారు. రాబోయే ఎన్నికల్లో వరంగల్ లోక్‌సభ టికెట్ ను బాబు మోహన్ ఆశించారు. కానీ కాషాయ పార్టీ తనను పరిగణించకపోవడంపై నిరాశ చెంది రాజీనామా చేసినట్లు సమాచారం. ఫిబ్రవరి 7, బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర బిజెపి చీఫ్ జి కిషన్ రెడ్డి, పార్టీ ఓబిసి మోర్చా కె లక్ష్మణ్ తనను పక్కన పెట్టారని ఆరోపించారు.



## అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. బీఆర్ఎస్‌ది ఎప్పుడూ ప్రజాపక్షమే : హరీశ్‌రావు

**తెలంగాణ వీణ/జనగామ:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జనగామ అంటే అమితమైన ప్రేమ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి ప్రస్తావన తెస్తుంటారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీజెండా ఎగురవేసిన సైనికులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. జనగామ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యక ర్తలతో బుధవారం జరిగిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొ న్నారు. ఆయన మాట్లాడుతూ.. మనకు ఉద్యమాలు, అరెస్టులు కొత్త కాదని స్పష్టం చేశారు. చంద్రబాబు, వైఎస్ హయాంలో నిర్బంధాలను చూసిన గడ్డ ఇది అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా.. మనది ఎప్పుడూ ప్రజాపక్షమే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేటికి 60 రోజులు పూర్తయ్యిందని హరీశ్‌రావు తెలిపారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారని తెలిపారు. రూ.4వేల పింఛన్ ఇస్తామని ఊదరగొట్టారని.. కానీ ఉన్న రెండు వేల పెన్షన్‌ను కూడా కట్ చేశారని విమర్శించారు. కేసీఆర్ పాలన ఉన్నప్పుడు ఎప్పుడైనా రైతుబంధు ఆగిందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వ్యవసా య పనులు ప్రారంభం కాకముందే రూ.15వేలు ఇస్తామన్నారని తెలిపారు. కానీ ఉన్న రూ.10 వేలు పోయింది.. వేస్తామన్న రూ.15వేలకు కూడా దిక్కులేదని అన్నారు.నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అబద్ధాలు చెబుతున్నారని హరీశ్ రావు విమర్శించారు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో భట్టిని నిలదీ స్తే సమాధానం లేదని అన్నారు. గ్రామాల్లో ఎడాపెడా కరెంటు కోతలు విధిస్తున్నారని ఆరోపించారు. రెండు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు మోసాలు చేసిందని మండిపడ్డారు. హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి ఎగవేత, దాతవేట వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ వస్తే హామీలకు ఎగనామం పెట్టాలని చూస్తున్నారని హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. లేదంటే కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.మహాలక్ష్మీ పథకం ఏమైందని హరీశ్‌రావు నిలదీశారు. మహాలక్ష్మీ ఇవ్వకుండా ఆడబిడ్డలను ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు.

## రాముడు శివుడు ఇక కృష్ణుడే మా నినాదం:యోగి ఆదిత్యానాథ్


2లో



## కాంగ్రెస్ కర్నాటకంపై మోడీ ధ్వజం

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** దేశాన్ని ఉత్తరాది , దక్షిణాదిగా విభజించే తీరులో వ్యవహరించడం దారుణమని ప్రధాని నరేంద్ర మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి విభజనరేఖల తీరుతో దేశ భవిత కుంటుపడుతుందని, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ, కర్నాటకలోని ఆ పార్టీ ప్రభుత్వం ఈ చెలగాటాల వైఖరిని వీడాలని, ఈ మేరకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. రాజ్యసభలో బుధవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల చర్చకు ప్రధాని సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీపరంగా విభజనరేఖలను చిత్రీకరిస్తోంది. పైగా ఆ పార్టీ అధికారంలో ఉన్న కర్నాటక ప్రభుత్వం నుంచి ఏకంగా పత్రికల్లో ప్రకటనలు ఇస్తున్నారని ఇది ప్రజా ధనం దుర్వినియోగం ద్వారా చేస్తున్న దుష్ప్రచారం అవుతోందని విమర్శించారు. కర్నాటకకు కేంద్రం నిధుల వాటాలో , పలు పన్నుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని చెపుతూ కర్నాటక కాంగ్రెస్ తరఫున సిఎం సిద్ధరామయ్య ఆధ్వరంలో ధర్నా నిర్వహించడాన్ని ప్రధాని ప్రస్తావించారు. వారు డిమాండ్లను ప్రస్తావించవచ్చు. అయితే వీరు ఎంచుకున్న ద్వేషపూరిత వైఖరి బాధాకరం , దేశానికి నష్టదాయకం అవుతుందని ప్రధాని తెలిపారు. ఈరోజున తాను నిర్ధిష్ట విషయంలో తన బాధను ఈ సభావేదిక ద్వారా అందరితో పంచుకుంటున్నానని,కొందరు వాడుతున్న పదజాలం దేశాన్ని ముక్కలు చేసే స్థాయిలో ఉంటోంది. కేవలం రాజకీయ స్వార్థప్రయోజనాలకు, అధికారం దొడ్డిదారిన దక్కించుకునేందుకు పాల్పడుతున్న చేష్టలు అందరిని కలవరపరుస్తున్నాయని ప్రధాని చెప్పారు. ఎన్నికలు, రాజకీయాలను పరిగణనలోకి తీసుకుని మొత్తం రాష్ట్రం ఈ విధంగా మాట్లాడటం ఇబ్బందికరం. ఇటువంటి భాషపదప్రయోగాలు అనుచితం అని పేర్కొన్న ప్రధాని

వివరాలు 2లో

## ఒడిశాలో బిజెపి, బిజెడి భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఒడిశాలోని బిజెపి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కూడా. రాష్ట్ర ప్రజలు 30 లక్షల మంది కూలీలుగా ఇతర రాష్ట్రాలకు వలస పోయారని, రాష్ట్ర ప్రభుత్వం 'వారి కోసం పని చేయకపోవడమే' అందుకు కారణమని రాహుల్ ఆరోపించారు. '30 లక్షల మంది తమ జీవనోపాధి నిమిత్తం ఇతర రాష్ట్రాలకు వలస పోగా ఒడిశా వెలుపలి నుంచి 30 మంది కోటీశ్వరులు రాష్ట్ర సంపదను దోచుకోవడానికి ఇక్కడికి వచ్చారు' అని రాహుల్ విమర్శించారు.ఒడిశాలో ఆదివాసీల జనాభా బాగా ఎక్కువగా ఉ ందని, కాని దళితులతో పాటు వారిని ప్రభుత్వం 'అలక్షం చేస్తోంది' అని ఆయన ఆరోపించారు. 'ఆరు ఏడు గంటల పాటు మీ 'మన్ కీ బాత్' వినేందుకు, 15 నిమిషాల సేపు మాట్లాడేందుకు ఇక్కడ్కి వచ్చాను' అని ఆయన చెప్పారు. ఒడిశాలో నిరుద్యోగితే అతిపెద్ద సమస్య అని, పరిశ్రమలు సరిగ్గా పని చేయడం లేదని రాహుల్ చెప్పారు. రాహుల్ అంతకు ముందు వేదవ్యాస్ శివ్ ఆలయంలో ప్రార్థనల రౌర్కెలాలో తన భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించారు. రౌర్కెలాలోని ఉదిత్‌నగర్ నుంచి పన్‌పోష్ ఛక్ వరకు 3.4 కిలో మీటర్ల పాదయాత్రకు ఆయన ఉపక్రమించారు. ఎఐసిసి ఒడిశా ఇన్‌చార్జి అజయ్ కుమార్, ఒపిసిసి అధ్యక్షుడు శరత్ పట్నాయక్ వెంట రాహుల్ జనంతో ముఖాముఖి సాగించారు.ద

## కాంగ్రెస్ కర్నాటకంపై మోడీ ధ్వజం

(మొదటి పేజీ తరువాయి)

కర్నాటక ప్రభుత్వం వెలువరించిన యాడ్స్‌లోని భాషను చూసి ఏమనుకోవాలి? అని ప్రశ్నించారు. దేశం ముందుకు వెళుతోంది. రేపటి తరం సరైన భవితను ఎంచుకునేందుకు సాగుతోంది. దీనిని అడ్డుకునే రీతిలో ఇప్పుడు వ్యవహరించడం ఇబ్బందికరం అని స్పష్టం చేశారు. దేశంలోని ఒక ప్రాంతంలో తయారు అయిన వ్యాక్సిన్‌ను దేశంలోని ఇతర పార్టీలకు ఇవ్వడం ఎందుకని కొందరు చెపుతున్నారు ? ఇది ఎంతవరకూ సబబు అని మోడీ ప్రశ్నించారు. ఇటువంటి ఆలోచనలు ఏమిటీ? ఇటువంటి బాదాకరమైన భాషను ఏకంగా ఓ జాతీయ పార్టీ వాడటం నిజానికి విషాదకరం అవుతుందని తెలిపారు.

**ఈ దేశం కేవలం భూ తునక కాదు అంతకు మించి ఎంతో ఉంది**

భారత దేశం అంటే కేవలం కొన్ని ప్రాంతాల కలయికలతో కూడిన భూ భాగం అని అనుకోరాదు. ఇది భూతునక అనుకోవడం, దీనికి ప్రాంతీయ భేదాలు ఆపాదించడం బాధాకరం అవుతుందని మోడీ తెలిపారు. శరీరంలో ఎక్కడైనా నొప్పి ఉంటే అది అంతటికి తెలుస్తుంది. మన పాదానికి ముల్లు గుచ్చుకుంటే తనకెందుకు లే అని మన చేయి అనుకోదు. దీనిని తొలిగించేందుకు సహజసిద్ధంగా , అసంకల్పితంగా చొరవ తీసుకుంటుందని చెప్పారు. ఇది మనకు కూడా వర్తిసుందని దేశంలో ఎక్కడైనా ఇబ్బంది ఏర్పడితే ఇతర ప్రాంతాలు కూడా బాధపడుతాయి. అందరు కూడా దీనిని అనుభూతి చెందుతారు. ఏదైనా శరీరభాగం పనిచేయకపోతే మనను దివ్యాంగులుగా వ్యవహరిస్తారు. ఏ ప్రాంతం అయినా ప్రగతి లేకపోతే దేశం అంతా కూడా దెబ్బతింటుందని, ప్రగతికర దేశంగా ఎవరూ చూడంని తెలిపారు. దేశాన్ని ఒకే ప్రాంతంగా భావించాల్సి ఉంటుంది, తప్పితే వేర్వేరు భాగాలుగా పరిగణించరాదని,ఈ భావనతో ముందుకు సాగడం చేటుకు దారితీస్తుందని విమర్శించారు. హిమాలయాలను ఉదాహరణ తీసుకోండి. ఈ పర్వతాల ప్రారంభ చోటున ఉద్భవించిన నదుల జలాలను ఇతర ప్రాంతాల వారు అనుభవించడం లేదా? అని ప్రశ్నించారు. విభజన ఆలోచనలు తలెత్తితే , ఇది ఇంతటితో ఆగిపోదు. బొగ్గు గనులు ఉన్న రాష్ట్రాల బొగ్గు ఇతర ప్రాంతాల వారు పంచు కోకూడదా? కాదంటే ఇక దేశం ఏ గతి నడుస్తుంది? అని ప్రశ్నించారు. తూర్పు రాష్ట్రాలు తమ వైపు నుంచి వీచే గాలిని ఇతర రాష్ట్రాలకు వెళ్లనివ్వమని చెపితే ఏం జరుగుతుందని ప్రశ్నించారు. మా డబ్బు మా పన్నుల వాటా అని కొందరు అనుకోవడం ? ఏమిటిది అని కాంగ్రెస్‌కు చురకలు పెట్టారు. . ఈ దేశం అంతా ఒక్కటిగా భావించుకుని ముందుకు సాగండి. ప్రగతిపథంలో సమిష్టిత్వం తప్పితే సంకుచితం పనికిరాదని మోడీ స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌లో చేరేందుకు 20మంది ఎంఎల్‌ఎలు సిద్ధం: జగ్గారెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్, బిజెపి మధ్య పాలనా పరంగా ఎంతో వ్యత్యాసం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. బిఆర్‌ఎస్ నేతలు ఏనాడూ సచివాలయానికి రాలేదని, కేవలం వారి ఇళ్ల నుంచే పరిపాలన కొనసాగించారని ఎద్దేవా చేశారు. గాంధీభవన్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందన్న విజయసాయిరెడ్డిపై ఫైర్ అయ్యారు.బిజెపి తరపున విజయసాయి రెడ్డి వకాల్తా ఏమైనా పుచ్చుకున్నాడా అని ప్రశ్నించారు. వైఎస్‌ఆర్‌లాంటి మహా నాయకుడి కొడుకు జగన్ ఇంత నీచమైన దగజారుడు రాజకీయాలు చేయడం శోచనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదని బావ, బావమరిది హరీశ్‌రావు, కెటిఆర్ కొత్త కుట్రలకు తెర లేపారని ఆరోపించారు. బిజెపి అనే గొడుగు కిందే బిఆర్‌ఎస్, వైసిపిలు పనిచేస్తున్నా యంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'బిజెపి ఆదేశాలతోనే ఎపి సిఎం జగన్, బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ పనిచేస్తు న్నారు. వ్యాపారుల ను కెసిఆర్, కెటిఆర్ అయోమయానికి గురి చేస్తున్నారు.ఎంఎల్‌ఎలను నిలబెట్టుకునేందుకు బిఆర్ ఎస్ నేతలు డ్రామాలు ఆడుతున్నారు. 20 మంది ఆ పార్టీ ఎంఎల్‌ఎలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోపే ఈ 20 మందిని పార్టీలోకి తీసుకుంటాం' అని వెల్లడించారు. రానున్న రోజుల్లో ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్ ఐదేళ్లు అధికారంలో ఉండటం పక్కా అని అన్నారు.

# ఆర్టీసిని లాభాల బాటలో ముందుకు తీసుకుపోతాం: మంత్రి పొన్నం ప్రభాకర్

**తెలంగాణ వీణ/మాదాపూర్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థలో విధులు నిర్వహిస్తున్న సంస్థ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసి ఆర్టీసిని లాభాల బాటలో ముందుకు తీసుకొని పోవాలని రవాణా శాఖ, బిసి సంక్షేహ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కొండాపూర్ 8వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ సన్ని ఆధ్వర్యంలో టిఎస్‌ఆర్టీసికి చెందిన 82 మంది కానిస్టెబుళ్ల శిక్షణ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్, ఆర్టీసి సంస్థ ఎండి వీసీ సజ్జనార్ ఐపిఎస్‌లు హాజరై శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గోన్నారు.అనంతరం మంత్రి పోన్నం ప్రభాకర్ మాట్లాడుతు కొత్తగా విధుల్లో చేరబోతున్న కానిస్టేబుళ్లకు అభినందనలు తెలియజేశారు. నిబద్ధతతో పనిచేయాలన్నారు. సంస్థలోని 50వేల మంది సిబ్బందిని, బస్సులను కాపాడాల్సిన బాధ్యత తమరిపై ఉందనే విషయం మరచిపోవద్దన్నారు. రాబోయే కాలంలో ఆర్టీసిని ఇంకా ముందుకు తీసుకొని పోయి లాభాల బాట పట్టేల్లు చూడాలన్నారు. కారుణ్య నియామకం ద్వారా టిఎస్ ఆర్టీసిలో ఇటీవల 80 మంది కానిస్టేబుళ్లుగా నియమితులయ్యారన్నారు. వారిలో 33 మంది పురుషులు కాగా 48 మంది మహిళలు ఉన్నారని తెలిపారు.టిఎస్ ఆర్టీసి ఎండి వీసీ సజ్జనార్ ఐపిఎస్ మాట్లాడుతు కొత్తగా 82 మంది




కానిస్టేబుళ్లు టిఎస్ ఆర్టీసిలో చేరతున్నందున ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కొత్త రక్తంతో సంస్థ మరింత అభివృద్ధి పథంలో ముందుకుళ్తుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణలో మాదిరిగానే నిబద్ధతతో విధులు నిర్వహించాలని కానిస్టేబుళ్లకు సూచించారు. చిత్తశుద్దితో పని చేస్తూ సంస్థ అభ్యున్నతికై మీవంతుగా తోడ్పాడునందించాలన్నారు. ఒక ఎలలో సమర్థవంతంగా కానిస్టేబుళ్లకు శిక్షణ ఇచ్చిన టిఎస్‌ఎస్పి అదనపు డీజీపీ స్వాతి లక్రా, కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ సన్నిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో టిఎస్ ఆర్టీసి కృష్ణకాంత్, 8వ బెటాలియన్ అదనపు కమాండెంటు కె. సుబ్రమణ్యం తదితరులు పాల్గోన్నారు.


# సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద నిలువెత్తు బంగారం ఆన్‌లైన్‌లో సమర్పించే సౌకర్యం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ సమాజం మహిమాన్విత శక్తులుగా కొలిచే సమ్మక్క సారక్కల గద్దెల వద్ద నిలువెత్తు బంగారం(బెల్లం) సమర్పించే భక్తులు ఎంతో పవిత్రమైన కార్యంగా భావిస్తారని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధవారం జాతరకు వెళ్ళలేని భక్తులు తమ నిలువెత్తు బంగారం అమ్మవారి గద్దెల వద్ద సమర్పించే సేవలను సచివాలయంలోని తన కార్యాలయంలో ప్రారంభించారు.తన మనవడు కొండా మురళీకృష్ణ పేరును మీ సేవ వెబ్‌సైట్‌లో నమోదు చేసి, బరువు ప్రకారం డబ్బులు చెల్లించి అమ్మవారి గద్దెల వద్ద నిలువెత్తు బంగారం సమర్పించే సౌకర్యాన్ని పొందారు. వివిధ కారణాలతో సమ్మక్క సారాలమ్మలను దర్శించుకోలేని భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఐటి శాఖ సహకారంతో దేవాదాయ శాఖ అమలు చేస్తున్న ఈ సేవలు నేటి నుంచే ప్రజలకు అందుబాటులోకి వస్తాయి. మీ సేవ, టి యాప్ ఫోలియో, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎవరి పేరు మీద బంగారం సమర్పించాలనుకుంటురో వారి బరువును అనుసరించి డబ్బులు చెల్లించి ఈ సేవలను బుక్ చేసుకునే వెసులుబాటును దేవాదాయ శాఖ అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 5 వేల మీ సేవా సెంటర్లు, దేశంలోని దాదాపు 1.5 లక్షల పోస్టల్ కేంద్రాలు (తెలంగాణలో 6 వేల కేంద్రాలు) ఈ సేవలను అందిస్తాయి.



దేవాదాయ శాఖ సంవత్సరం పొడవునా బంగారం సమర్పణ సేవలను అందిస్తుందన్నారు.బంగారం సమర్పణతో పాటు, అమ్మవారి ప్రసాదం కావాలనుకునే వారు కూడా పోస్టల్ డిపార్ట్ మెంట్, టి యాప్, మీ సేవా కేంద్రాల ద్వారా డబ్బులు చెల్లిస్తే, పోస్టల్ శాఖ కొరియర్ ద్వారా వారికి ప్రసాదాన్ని అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, పోస్టల్ డిపార్ట్ మెంట్, మీ సేవ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో బిసిలకు రూ.20 వేల కోట్లు కేటాయించాలి: కవిత



**తెలంగాణ వీణ/వికారాబాద్:** ప్రతి ఏడాది బిసిలకు రూ.20 వేల కోట్ల బడ్జెట్ పెడుతామని కాంగ్రెస్ వాళ్లు చెప్పారని, ఇప్పుడు అసెంబ్లీ సమావేశాల్లో ఆ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు. వికారాబాద్‌లో బిసి సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంఎల్‌సి కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని డిమాండ్ చేశామని, జాగృతి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్నామని, ఉమ్మడి రాష్ట్రంలోనే జాగృతి ఆధ్వర్యంలోనే 20 వేల మందికి ఉపాధి కల్పించామని గుర్తు చేశారు.తెలంగాణ జాగృతి నుంచి భారత జాగృతిగా మార్చి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని కవిత వివరించారు. ఎప్పుడైతే బిసిలకు న్యాయం జరుగుతుందో అప్పుడే మహిళా రిజర్వేషన్లు అమలవుతాయని, కొత్త ప్రభుత్వం బిసిలకు అనేక వాగ్దానాలు ఇచ్చిందని, యునైటెడ్ ఫ్రంట్, భారత్ జాగృతి ఆధ్వర్యంలో మూడు డిమాండ్లు చేస్తున్నామని తెలియజేశారు.తెలంగాణ అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాలని కోరామని, వెంటనే కులగణన చేసి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. రేపటి అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న ఇందిరాపార్కులో మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఇల్లు కూలి ఆరుగురు కార్మికులు మృతి



**తెలంగాణ వీణ/ఊటీ :** తమిళనాడులోని ఊటీలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం కూలిపోగా ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే మరణించారు. వారంతా మహిళలే అని పోలీసులు తెలియజేశారు. ఆ ప్రాంతంలో రక్షణ, సహాయ కార్యక్రమాలు ప్రస్తుతం సాగుతున్నాయి. లవ్‌డేల్ సమీపంలో సంభవించిన ఈ ఘటనలో మరి ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారని, ఒక వ్యక్తి జాడ తెలియరావడం లేదని పోలీసులు చెప్పారు. క్షతగాత్రులను ఊటీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## రాముడు శివుడు ఇక కృష్ణుడే మా నినాదం:యోగి ఆదిత్యానాథ్



**తెలంగాణ వీణ/లక్నో :** మథురలో కృష్ణ జన్మభూమి వివాదం తరువాతి ప్రాధాన్యక్రమ అంశం అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలో యోగి బుధవారం అత్యంత భావోద్వేగ రీతిలో కవిత్వాత్మక ప్రసంగం సాగించారు. ఈ సందర్భంగా ముందుగా అయోధ్యలో రామాలయ ప్రాణప్రతిష్ఠ అత్యంత ఉజ్వల ఘట్టం అని కొనియాడారు. దీనిని తామే కాదు అంతా స్వాగతిస్తున్నారని తెలిపారు. రాముడు వైభవోపేతంగా నిలిచాడు, ఇక బిజెపి ముందున్న రెండో కీలక అంశం మథురలో కృష్ణ జన్మభూమి అని తెలిపారు.రామ్‌లల్లా మెరిసి నిలిచాడు, ఇక కృష్ణ కన్హయ్య కూడా కట్లుతెంచుకుంటాడని వ్యాఖ్యానించారు. అయోధ్యలో ఉత్సవాలను చూసి అక్కడి జ్ఞానవాపి మసీదు సంబంధిత ప్రాంతంలోని నంది తన ఇన్నేళ్ల కట్టు తెంచుకుని పరుగులు తీసింది. అర్ధరాత్రి వేళ తన బాబా పూజాదికాలు చూసిందని వారణాసిలో జ్ఞానవాపిలో ఇటీవల జరిగిన పూజాదికాలను ప్రస్తావించారు. ఇక కృష్ణ జన్మభూమి వివాదం కూడా కొలిక్కి వస్తుందని , రాముడు శివుడు తరువాత ఇక కృష్ణుడు తమ అజెండాలో జెండాగా నిలుస్తారని ఆదిత్యానాథ్ తెలిపారు.

## బాసర జ్ఞాన సరస్వతీ దేవీ జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవానికి మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**తెలంగాణ వీణ/బాసర:** 14న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించుటకు మంత్రి కొండా సురేఖను, ఆలయ ఈవో వి. విజయ రామారావు, ఎఈవో సుదర్శన్, ఆలయ ఛైర్మన్ శరత్ పాఠక్ మర్యాదపూర్వకంగా కలిసి బాసర జ్ఞాన సరస్వతీ దేవీ జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవానికి ఆహ్వా నించారు. ఈ మేరకు బాసర జ్ఞాన సరస్వతీ దేవీ జన్మదినోత్సవమైన వసంత పంచమి మహో త్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 14 న దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని, ఈ మేరకు బాసరలో ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు వైభవోపేతంగా వసంతపంచమి ఉత్సవాన్ని నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది.బాసర జ్ఞాన సరస్వతీ దేవీ జన్మదినోత్సవమైన వసంత పంచమి మహోత్సవాన్ని పురస్కరించుకొని బాసరలో ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు వైభవోపేతంగా వసంతపంచమి ఉత్సవాన్ని నిర్వహించేందుకు దేవాదాయ శాఖ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## ఎస్‌టిపిని త్వరగా ప్రారంభించాలి: బండారి లక్ష్మారెడ్డి







**తెలంగాణ వీణ/ఉప్పల్:** 32 కోట్ల రూపాయల వ్యయంతో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హెచ్ఎంటి పెద్ద చెరువు పై నిర్మించిన ల17.5 ఎం ఎల్ డి సామర్థ్యం కలిగిన ఎస్‌టిపి ఎన్నికల కోడ్ రావడంతో గత ప్రభుత్వం ప్రారంభించ లేకపోయింది. ప్రారంభానికి సిద్ధంగా ఉన్నది కాబట్టి తొందరగా ప్రారంభించి ఉపయోగం లోకి తేవాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కోరడం జరిగింది. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బుధవారంస్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎస్టీపీని అధికారులతో కలిసి సందర్శించటం జరిగింది.కలిసి పరిశీలించడం జరిగింది.ఎస్‌టిపి మొత్తం 27.5 ఎం ఎల్ డి సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు ప్రారంభిస్తే హెచ్ఎంటి నగర్ చెరువులోకి వచ్చి చేరుతున్న కలుషిత నీరు మురుగునీరు శుద్ధి చేయబడతాయి తద్వారా చెరువులో గుర్రపు డెక్క పెరగడం తగ్గుతుంది అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లో దోమల బెడద కూడా తగ్గుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి జి ఎం సుబ్రహ్మణ్యం డి జి యం నాగేశ్వరరావు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు హెచ్ఎంటి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సరస్వతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్ అనువైన ప్రాంతం

**- టెలి పర్ ఫార్మెన్స్ ఇంప్రెసివ్ ఎక్స్ పీరియన్స్ సమ్మిట్ లో ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు హైదరాబాద్ చాలా అనువైన ప్రాంతం అని, పెట్టుబడులకు తమ ప్రభుత్వం సరళీకృతమైన విధానం ప్రవేశపెడుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మాదాపూర్ లోని ఐటీసీ కోహినూర్ లో జరిగిన టెలిపర్ ఫార్మెన్స్ ఇంప్రెసివ్ ఎక్స్ పీరియన్స్ సమ్మిట్ లో మంత్రి పాల్గొని ప్రసంగించారు. 1990వ దశకంలో పీవీ నర్సింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు హైదరాబాద్ లో ఐటీ ఇండస్ట్రీ కి అంకురార్పణ చేశారని, తర్వాత ఒక పార్టీ, మధ్యలో మళ్ళీ కాంగ్రెస్, 2014 లో ఇంకో పార్టీ, ఇప్పుడు మళ్ళీ తమ ప్రభుత్వం అధికారంలో ఉందని, అయినా ఐటీ, ఇండస్ట్రీ గ్రోత్ కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. టెలి పర్ ఫార్మెన్స్ గ్రూప్ ఫౌండర్ డానియల్ జులియన్, సీఈఓ అనీష్ ముక్కర్ ను ఇండియాకు వచ్చి ఇండస్ట్రీ స్థాపనకు హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవాలని విజ్ఞప్తి చేశినట్టు మంత్రి తెలిపారు. హైదరాబాద్ లో




అనుకూల వాతావరణం, మానవ వనరులు, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ పుష్కలంగా ఉన్నాయి..రాష్ట్రంలో 165 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి.. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు కు ప్లాన్ చేస్తున్నాం.. ఐఎస్బీ తరహాలో ఇది స్కిల్డ్ మ్యాన్ పవర్ అందిస్తుంది.. టాటా, మహీంద్ర కంపెనీలు స్కిల్ వర్సిటీ స్థాపనకు ముందుకు వచ్చాయి.రాష్ట్రంలోని గ్రామాల్లోనూ కుటుంబానికి ఒక సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఉన్నారు.హైదరాబాద్ దేశానికి మధ్యలో ఉంది.. ఇక్కడి నుంచి ఏ మెట్రోపాలిటన్ సిటీకి అయిన రెండు గంటల్లో వెళ్లొచ్చు.. ఇక్కడ భూకంపాలు రావు, ప్రకృతి విపత్తుల ప్రమాదం లేదు.. హైదరాబాద్ బెస్ట్ లివబుల్ సిటీ. మా ప్రభుత్వం టూరిజంపైనా ప్రత్యేక దృష్టి పెట్టింది.. టూరిజం గ్రోత్ 20 శాతం పెంచాలని టార్గెట్ పెట్టుమున్నాం.రేపటి నుంచి బడ్జెట్ సెషన్ నిర్వహిస్తున్నాం, ఐటీ, ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా స్ట్రక్చర్ పాలసీలు రూపొందిస్తున్నాం. జూన్ లో హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏ ఐ కంపెనీలను సమ్మిట్ కు ఆహ్వానిస్తున్నాము. హైదరాబాద్ ను ఏఐ టెక్నాలాజీకి హెడ్ క్వార్టర్స్ చేయాలన్నదే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాము

# ఎన్నికల వేళ..కొత్త నాటకానికి తెర: మంత్రి జూపల్లి


**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తప్పు చేసిన వారే భయపడుతారని, అందుకే పార్లమెంట్ ఎన్నికల సమయంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కొత్త నాటకానికి తెర తీశారని మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. బుధవారం గాంధీ భవన్ లో మంత్రి జుల్లి మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ ను తిరస్కరించారని. పార్లమెంట్ ఎన్నికల్లోనూ బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీట్ గెలుచుకునే పరిస్థితి లేదని ఆయనన్నారు. వరుస కట్టి ఆ పార్టీ లో ఉన్న ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని జూపల్లి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో తన పరువు కాపాడుకోవడానికి కెఆర్ఎంబి పేరు చెప్పి కొత్త రాజకీయ డ్రామాకు తెరలేపారని విమర్శించారు. తెలంగాణ ప్రజల అకాంక్ష మేరకు సోనియా గాంధీ నేతృత్వంలోని యూపిఎ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఛ్చిందని, 2014 లో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ తెలంగాణ ప్రజల అకాంక్షలకు భిన్నంగా పరిపాలించిందని, తెలంగాణ తెచ్చుకుందే నిధులు, నియమాకాల కోసమని,అయితే నీళ్ల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంటే అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటు బిజెపి కేంద్రంపై ఒత్తిడి తీసుకురాలేక పోయాయని, రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే ఉద్యమించాల్సి పోయింది కేంద్ర ప్రభుత్వంతో చెట్టా పట్టాల్ వేసుకుని తిరిగారని ధ్వజమెత్తారు. రైతు చట్టాలు, జిఎస్‌టి, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వత్తాసు పలికిందని గుర్తు చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాం జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాల్సింది పోయి మోకారిల్లిందని బిఆర్ఎస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలోని కృష్ణా బేసిన్ లో తెలంగాణ పరివాహక ప్రాంతం 68.5 శాతం అయితే సాధరణంగా నీటి కేటాయింపులు పరివాహక ప్రాంతం, కరువు నేలలు, జనాభా, సాగుయోగ్యమైన భూముల వంటి ఆంశాల ఆధారంగా జరుగుతాయని అందుకు అనుగుణంగా తెలంగాణకు 551 టిఎంసిలు, ఎపికి 260 టిఎంసిల కృష్ణా జలాలను పంచేలా డిమాండ్ చేయాల్సి ఉన్న దానికి భిన్నంగా కేవలం తెలంగాణకు 299 టిఎంసిలు ఆంధ్రప్రదేశ్ కు 512 టిఎంసిలకు ఒప్పందం కుదుర్చకుందని దుయ్యబట్టారు.గత పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 299 టిఎంసిల నీటి వాటాను వాడుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం




కుదుర్చుకుందన్నారు. ఈ వాటాను కూడా సరిగ్గా వాడుకోలేదన్నారు. నాగర్జున సాగర్ ప్రాజెక్ట్ లో 2013-2014 కు ముందు దాదాపుగా 150 టిఎంసిల పైగా నీటీని తెలంగాణ వాడుకుంటే, తెలంగాణ రాష్ట్రం వచ్చాక సగటున 85 టిఎంసిలను మాత్రమూ వాడుకుని తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. గత ఐదేండ్లలో నాగర్జున సాగర్ ప్రాజెక్టు నీటిని సగటున 35 టిఎంసిలను మిగుల్చుకుని, తదుపరి సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ తో వాటా కల్పించింది మీ ప్రభుత్వం కదా అని జూపల్లి ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్ ద్వారా 34 టిఎంసిలు వాడుకోవాల్సింది పోయి 100 టిఎంసిలకు పైగా కృష్ణా నదీ జలాలను ఇతర బేసిన్ లకు తరలించుకుపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందని ఆరోపించారు. దీని వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరోక్షంగా హక్కులు కల్పించి తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు తీరని అన్యాయం చేశారన్నారు.పునర్విభజన చట్టంలోని 11వ షెడ్యుల్‌లో లేనటువంటి పాలమూర్ - రంగారెడ్డి, దిండి, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టులను ఆ షెడ్యూల్‌లో చేర్చామని బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఏనాడైనా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, సాధించగలిగిందా అని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో జిఎన్ఎస్ఎస్, హెచ్ఎన్ఎస్ఎస్, వెలిగొండ, టిజిపి ప్రాజెక్ట్ లను 11వ షెడ్యుల్ ఉండగా, బిఆర్ఎస్ అభ్యంతరం చెప్పకపోగా కొత్తగా చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 8 టిఎంసిల నీటిని తరలించుకుపోవడానికి సహకరించిందన్నారు. పాలమూర్ %--% రంగారెడ్డి, దిండి, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టులను అనుమతి లేని ప్రాజెక్ట్ లు అని పొందుపరిచినప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అభ్యంతరం చెప్పలేకపోయిందని జూపల్లి ప్రశ్నించారు. ఇప్పుడు అధికారం కొల్పోయిన తర్వాత తెలంగాణ ప్రజల ఉద్వేగాలను, మనోభావాలతో రెచ్చగొట్టి, రాజకీయ ప్రయోజనాల కోసమే కొత్తగా కెఆర్ఎంబి అంశాన్ని తెరపైకి తెచ్చి ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేస్తుందని, కెఆర్ఎంబికి ప్రాజెక్ట్ లను అప్పగించడానికి ఒప్పుకోలేదన్నారు.భవిష్యత్ లో కూడా ఒప్పుకోమని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో సిడబ్ల్యూసీ సభ్యులు వంశీ చంద్ రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్ల పల్లి శంకర్, అనిరుధ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పౌర బిల్లుకు ఉత్తరాఖండ్ ఆమోదం

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** బిజెపి పాలిత ఉత్తరాఖండ్‌లో అత్యంత కీలకమైన ఉమ్మడి పౌర స్మృతి ( యుసిసి) బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో బుధవారం ఆమోదం పొందింది. దీనితో దేశంలోని పౌరులందరికి సార్వతిక లేదా ఉమ్మడి చట్టాలు వర్తిస్తాయి. ఈ మేరకు బిల్లుకు చట్టబద్ధతకు వీలేర్పడింది.ఉత్తరాఖండ్ అసెంబ్లీ బుధవారం ప్రత్యేకంగా సమావేశం అయింది. బిల్లును ముఖ్యమంత్రి సభలో ప్రవేశపెట్టారు. బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. అయితే అధికార పక్షం దీనిని తోసిపుచ్చింది. దీనితో బిల్లు నెగ్గింది. గవర్నర్ ఆమోదం పొందితే బిల్లు సమగ్రరీతిలో చట్టరూపం దాలుస్తుంది.బిల్లు ఆమోదం పొందిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి విలేకరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా అత్యధికులు కోరుకుంటున్న ఆలోచనకు ఇప్పుడు ఆమోదం పొందడం, ఈ క్రమంలో ఉత్తరాఖండ్ రాష్ట్రం అన్ని రాష్ట్రాల కన్నా ముందుండటం కీలక పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, రాష్ట్ర ప్రజలందరికి తాను ధన్యవాదాలు తెలియచేస్తున్నట్లు తెలిపారు.ప్రధాని మోడీ ఈ విషయంలో తమకు ఎంతో ప్రోత్సాహం అందించారని ఆయనకు మరోసారి ధన్యవాదాలు అని సిఎం తెలిపారు. ఈ బిల్లు ఎవరికో వ్యతిరేకం కాదని, ప్రతి ఒక్కరి మేలుకోసం అని, ప్రత్యేకించి మహిళలకు ఉపయుక్తం అన్నారు. వివాహాలు, భరణాలు, భృతి, వారసత్వం, విడాకులు వంటి వాటిలో అందరికి సమాన హక్కులను ఈ బిల్లు ద్వారా ప్రతిపాదించడం జరిగింది. దీనితో మహిళల పట్ల వివక్షణ తొలిగించేందుకు వారికి సమాన న్యాయం దక్రేందుకు వీలేర్పడిందని తెలిపారు. మతాలు, వర్గాలకు అతీతంగా పౌరులందరికీ పలు విషయాలలో ఉమ్మడి చట్టాల వర్తింపు ఉద్దేశించి ఈ బిల్లు తీసుకువచ్చారు. పలు సంవత్సరాలుగా ఉమ్మడి పౌరస్మృతి విషయం వివాదాస్పదం అవుతూ వచ్చింది. పాలిత రాష్ట్రాలలో చట్టరూపం దాల్చేందుకు రంగం సిద్ధం అయింది. బిజెపి పాలిత



ఉత్తరాఖండ్‌లో తొలిసారిగా ఈ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందింది. దీనితో బిల్లుకు చట్టబద్ధత ఏర్పడింది. తాజాగా రాజస్థాన్‌లోని బిజెపి ప్రభుత్వం కూడా యుసిసి బిల్లును తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంది. వచ్చే అసెంబ్లీ సెషన్‌లో ఈ బిల్లుతీసుకువస్తామని రాజస్థాన్‌లో బిజెపి నేతలు బుధవారం ప్రకటించారు. ఇతర రాష్ట్రాలలో కూడా సంబంధిత విషయంలో చర్యలు ఆరంభం అయ్యాయి. లోక్‌సభ ఎన్నికలకు రెండు నెలల ముందు ఉత్తరాఖండ్ యుసిసి ఆమోదం బిజెపి కార్యాచరణలో మరో కీలక అంశం అయింది.

### యుసిసిని చట్టసభలు ఆపాదించలేవు: ప్రకాశ్ అంబేద్కర్

ఉత్తరాఖండ్‌లో యుసిసి చట్టరూపం తరువాత బిఆర్ అంబేద్కర్ మనవడు, వంచిత్ బహుజన్ అఘాదీ (విబిఎ) నేత ప్రకాశ్ అంబేద్కర్ స్పందించారు. యుసిసిని పార్లమెంట్ ఏకపక్షంగా పౌరులందరిపైనా రుద్దేందుకు వీల్లేదని తెలిపారు. మన రాజ్యాంగం అందరికి మతపరమైన స్వేచ్ఛను ఇచ్చింది. పౌరులు తమ అభిప్రాయం మేరకు ఎంచుకునే మత జీవన విధానాన్ని పాటించవచ్చు , ఏ ప్రాథమిక హక్కుకు ఎటువంటి చేటు లేనంత వరకూ ఈ స్వేచ్ఛ నిరాటంకం అవుతుందన్నారు. రాజ్యాంగాన్ని పూర్తి స్థాయిలో మార్చితే తప్పితే యుసిసిని ప్రభుత్వాలు అమలులోకి తీసుకువచ్చేందుకు వీల్లేదని స్పష్టం చేశారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ




**తెలంగాణ వీణ/జంగారెడ్డిగూడెం:** జంగారెడ్డిగూడెం లో పాస్టర్ గెడ్డం జాషువ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కంభం విజయ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయరాజు మాట్లాడుతూ పాస్టర్ గెడ్డం జాషువ సేవ దృక్పథంతో పేద ప్రజల కోసం తనవంతు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు పేదల కోసం మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళలకు విజయరాజు చేతుల మీదుగా కుట్టుమిషన్లను పంపిణీ చేశారు.

## రాజ్యసభ సభ్యులుగా గొల్ల బాబురావు



**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** దళిత జాతి రత్నం వీర కొవ్వలి ముద్దుబిడ్డ పాయకరావుపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే గొల్ల బాబురావు్ని రాజ్యసభ సభ్యునిగా పోటికి వైఎస్ఆర్సిపి తరఫున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ప్రకటించారు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్గా మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసి దళితుల ఔన్నత్యం ఇనుమడింప చేసి పాయకరావుపేటలో వివిధ రంగాల్లో ప్రజాసేవ చేసి భారతదేశంలో ఉన్నత చట్టసభ రాజ్యసభకు అనతి కాలంలోనే అడుగుపెడుతున్న నాకు అత్యంత ఆత్మీయులు గౌరవనీయులు గొల్ల బాబురావుకి నా శుభాకాంక్షలు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కనకయ్య, సురేష్ బాబు, సాయి కుమార్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యం

**- అందుకు పార్టీ కార్యకర్తలు శ్రద్ధతో పని చేయాలి**

**- బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ దిశా నిర్దేశం చేశారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన జిల్లా పదాధికారుల మొదటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ అనుకూల పవనాలు విస్తున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ఈసారి 400 పార్లమెంటు స్థానాల మార్కును దాటబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను ఈసారి బీజేపీ గెలవబోతుందని అన్నారు. పార్టీ శ్రేణులు అందరూ గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలని దృష్టిలో ఉంచుకొని భారత్ రైస్ పేరుతో 1 కేజీ 29 రూపాయలకే బియ్యం అందించబోతుందని అన్నారు.




ఇందుకుగాను భారత ప్రభుత్వానికి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కేవీ రంగా కిరణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామ రాజు, మహబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, మడివి రవి, జిల్లా ఉపాధ్యక్షులు



గుగులోత్ రామచందర్ నాయక్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్, జిల్లా కార్యదర్శులు ముత్యాల వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిదులు పోనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల మహేష్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, కొలికపోగు మునలయ్య, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు బోడా సురేందర్ నాయక్, చిత్రా సరస్వతి, సలీం, అసెంబ్లీ కన్వీనర్లు బలగాని గోపి కృష్ణ, భిక్షపతి, నరేంద్రబాబు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 15రోజుల్లో 15 వేల పోలీసు ఉద్యోగాల భర్తీ

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** యుద్ద ప్రాతిపదికన ఖాళీ పోస్టుల భర్తికి చర్యలు చేపడుతున్నామని, అభ్యర్థులు పరీక్షల గురించి ఆలోచించకుండా సన్నద్ధం కావాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం నెక్లెస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రం వద్ద నిర్వహించిన సింగరేణి మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హజరై సింగరేణిలోని 441 మంది కారుణ్య నియమాక ప్రతాలు అందచేశారు. తమది ప్రజా ప్రభ్వుత్వమని, ఒక్కో సమస్య పరిష్కరించుకుంటూ ముందుకు పోతోందన్నారు. ఒక కుటుంబంలో నలుగురి ఉద్యోగాలు ఊడగొడితే 441 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఈ ప్రక్రియ ఇంతటితో ఆగదని 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.రానున్న 15రోజుల్లో 15 వేల పోలీసుల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. త్వరలో64 కొత్త ఖాళీలతో గ్రూప్ -1 నోటిఫికేషన్ కూడా జారీ చేస్తామన్నారు. రాష్టంలోని 30 లక్షల నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల నియామకాల కోసం అన్నిరకాల ప్రయత్నాలు చేస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.గత ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన సింగరేణి సంస్థను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు. తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికుల పాత్రను ఎవరూ తగ్గించలేరని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు తెలంగాణ సాదనలో వైఫల్యం చెందినా కార్మికులు రాష్టం కోసం అనేక పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిని ఖాయిలా పడేలా చేసిందని ఆయన అన్నారు. కేంరద్రం కూడా సింగరేణి సంస్థకు అనేక అడ్డంకులు సృష్టించిందన్నారు. గత ఎన్నికల్లో సింగరేణి ప్రాంతం కాంగ్రెస్ కు అండగా నిలిచి ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు వేలాది ఓట్ల మెజారిటీ రావడం వెనుక సింగరేణి కార్మికుల కృషి వుందని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల అధికారంలో వున్న బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘానికి సింగరేణి ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే వచ్చాయని సిఎం అన్నారు. సింగరేణిలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని ఇటివలే తాను ఆదేశించినట్లుగా ఆయన



స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించే అంశంపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి తెలిపారు.కారుణ్య నియామకాల వయస్సు సడలింపు అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. అనంతరం డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రానికి తలమానికమైన సింగరేణి కాలరీస్ నుఇందిరమ్మ రాజ్యంలో కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు.సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుంటుందని,ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పట్ల మానవీయంగా వ్యవహరిస్తుందన్నారు.కార్మిక హక్కులు కాపాడే విధంగా ప్రజా పాలన అందిస్తామని,తెలంగాణలో బొగ్గు బావులు సింగరేణికి ఉండేలా కేంద్రంతో మాట్లాడుతున్నామన్నారు. బొగ్గు బావులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర గత ప్రభుత్వం చేసిందని,సింగరేణి సంస్థలో 1.05 లక్షల ఉద్యోగాలను గత పాలకులు 42 వేలకు కుదించారని ఈ ఎన్నికల్లో తిరిగి వాళ్లే గెలిచి ఉంటే ఐదు వేల కు కుదించేవారేమో అంటూ ఎద్దేవా చేశారు.గత పాలనలో కార్మికులకు ద్రోహం చేసిన ప్రభుత్వాన్ని మార్చుకొని స్వేచ్ఛ, ప్రజాపాలన, ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం తోనే సాధ్యమని మీ ఉద్యోగాల కోసం మీరు కాంగ్రెస్ ను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణి కాలరీస్ సంస్థను గత ప్రభుత్వం తమ రాజకీయాలకు, స్వలాభం కోసం వాడుకున్నారని,పది సంవత్సరాలు పరిపాలించి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని ఆయన ఆరోపించారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారంగా ప్రజా ప్రభుత్వం రాగానే పారదర్శకంగా నియామకాలు చేస్తామని చెప్పామని అందులో భాగంగానే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాక్షిగా సింగరేణి సంస్థలో 441 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్నామన్నారు.రాష్టంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేసి తెలంగాణ కోసం కొట్లాడి రాష్టం తెచ్చుకున్న యువతీ యువకుల ఆశలు నిజం చేస్తామన్నారు.ఎల్బీ స్టేడియంలో ఒకే రోజు 7 వేల మంది నర్సులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి గొప్ప కార్యక్రమాన్ని మొదలుపెట్టామని,నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఇందిరమ్మ పరిపాలనలో నియామక ప్రక్రియ మొదలైందన్నారు.సింగరేణి సంస్థలోని ప్రతి వ్యవస్థ రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుందని,నియామక పత్రాలు తీసుకున్న ఉద్యోగులందరినీ రాష్ట్ర సంపదగా కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నదన్నారు.స్వేచ్ఛ స్వతంత్రం భేషా జాలలు లేకుండా ప్రతి సమస్యపై సింగరేణి కార్మికులు గళమెత్తాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సింగరేణి కార్మికులకు తిరిగి సంపూర్ణ స్వేచ్ఛను అందిస్తుమన్నారు.సింగరేణి ఉద్యోగాలకు గాని స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించే సంస్థను ఈ ప్రభుత్వం కాపాడుతుందని,సహజ వనరులు అందించి రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి సంస్థ భాగస్వామ్యం కావాలన్నారు.రాష్టంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేసి ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై గత రెండు నెలలుగా వక్ర భాష్యాలు మాట్లాడుతున్న వారి నుంచి ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు.కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్, కోవా లక్ష్మీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికు మారి, సింగరేణి ఎండి బలరాం నాయక్, ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ జనప్రసాద్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొన్నారు.

# ఢిల్లీ మెట్రో రైలులో రాష్ట్రపతి ముర్ము ప్రయాణం

**- భద్రత కాన్వాయ్‌ను విడిచిపెట్టి సామాన్య ప్రయాణికురాలిలా**

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం ఢిల్లీ మెట్రో రైలు, షటిల్ బస్ సర్వీస్ ల్లో ప్రయాణించి తన అనుభూతిని పంచుకున్నారు. ఢిల్లీ మెట్రో రైలులో ఈ విధంగా ప్రయాణించిన రెండో రాష్ట్రపతి ముర్ము అవుతారు. 2012లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ కూడా మెట్రో రైలులో ప్రయాణించారు. భారీ భద్రతను విడిచిపెట్టి సామాన్య ప్రయాణికురాలిగా ఆమె కొంతసేపు మెట్రో రైలులో ప్రయాణించడం ప్రయాణికులకు అబ్బురమనిపించింది. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముచ్చటించారు. వారి కెరీర్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు.రైల్లో సౌకర్యాల గురించి అడిగారు. ఆమె వెంట ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ వికాస్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా మెట్రో పనితీరును, ప్రస్తుతం నిర్మాణమవుతున్న వివిధ ప్రాజెక్టులను కుమార్ రాష్ట్రపతికి వివరించారు. కశ్మీర్ గేట్ రాజా నహర్ సింగ్ వైలెట్ లైన్ కారిడార్ లో సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ నుంచి నెహ్రూ ప్లేస్ మెట్రో స్టేషన్ వరకు ఆమె ప్రయాణించారు. తిరిగి సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ వ్యవస్థలో ఎన్‌సిఎంసి ( నేషనల్ కామన్ మొబైలిటీ కార్డు ) రూపే కార్డు ఉపయోగించారు.విజిటర్స్ బుక్ నమోదులో మెట్రో రైలులోతన ప్రయాణి ఆహ్లాదంగా సాగిందని అభినందించారు. ప్రపంచంలో అత్యంత ఆధునికమైన, సమర్ధవంతమైన ప్రజారవాణా వ్యవస్థగా పేరు పొందిందని, అన్ని ప్రమాణాలతో దీన్ని నిర్వహించడం దేశానికి గర్వకారణమని కితాబు ఇచ్చారు. రాష్ట్రపతి మెట్రో రైలు ప్రయాణం వీడియో వైరల్ అయింది. ఇదే విధంగా సెంట్రల్ సెక్రటేరియట్ మెట్రో స్టేషన్ (గేట్ నెం.4) నుంచి అమృత్ ఉద్యాన్ (గేట్ నెం. 35) వరకు షటిల్ బస్ సర్వీస్‌లో ప్రయాణించారు. అమృత్ ఉద్యాన్‌ను సందర్శనకు వచ్చే వారి కోసం



ఉదయం 9.30 నుంచి సాయంత్రం 5 గంటలవరకు ప్రతి 30 నిమిషాలకు ఈ బస్సు సర్వీస్ నడుపుతున్నారు.

## సంక్షేమ సంఘం సభ్యులను అభినందించిన సతీష్ రెడ్డి



**తెలంగాణ వీణ/కూకట్‌పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, మసీద్ గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గా గెలిచిన అబ్దుల్ భాఖీకి సెక్రటరీ గా గెలిచిన ధత్తు ముదిరాజ్ కి, సీనియర్ సభ్యులు రామ్ రెడ్డికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో, బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ, సంక్షేమ సంఘాల ప్రతినిధులు బస్తీ సమస్యల విషయంలో చొరవ తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. అబ్దుల్ భాఖీ ని గెలుపుకోసం సహకరించిన రామ్ రెడ్డి, విష్ణు, రమేష్ విహారి తదితరులకి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కారిక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి, దేంది అరవింద్ రెడ్డి, కొమ్ము బాబు, మొయిజ్ అల్లాపూర్, నాగ మల్లి తదితరులు పాల్గొన్నారు.

## నివాసాల నడుమ నిర్వహిస్తున్న పిజి హాస్టల్‌ను వెంటనే తొలగించాలి

**- ఇళ్ల మధ్య హాస్టల్ ఇబ్బందిగా మారిందని బాగ్ అమీర్ కాలని వాసుల ఆవేదన**



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** కూకట్ పల్లి బాగ్అమీర్‌లోని నివాసాల నడుమ, శ్రీలక్ష్మీ పీజీ ఫర్ మెన్స్ హాస్టల్ నిర్వహిస్తుండటం వల్ల, స్థానికులు పలు ఇబ్బందులకు గురవుతున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలు నివసించే ఇండ్ల మధ్యనే అనుమతికి మించి నిర్మించిన అక్రమ నిర్మాణ భవనంలో పి జి హాస్టల్ పార్కింగ్ సౌకర్యం లేకుండా నిర్వహిస్తుండటం వల్ల, హాస్టల్లో ఉన్న యువకులు తమ వాహనాలను రోడ్లమీద పార్కింగ్ చేయడంతో,రోడ్డుపై వెళ్ళే స్థానిక వాహన దారులకు, దారిలో వచ్చి పోయే కుటుంబాలకు ,అలాగే అటుగా వెళ్ళే మహిళలకు ఇబ్బంది కలిగిస్తున్నారనీ, అదే కాకుండా రాత్రి వేళలో మద్యం సేవించి, పక్కన ఉండే నివాసాల పైకి, బిల్డింగ్ పైనుంచి కిందికి మద్యం సీసాలను ను రోడ్డు పైకి విసిరేస్తుండటంతో, న్యూసెన్స్ చేస్తున్నారనీ పి జి హాస్టల్ నిర్వాకున్ని, బిల్డింగ్ యజమాని నీ ప్రశ్నిస్తుండగా, స్థానిక గ్రామ పెద్దలపై హాస్టల్ లో ఉంటున్న యువకులు తిరగబడుతున్నారనీ స్థానికులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, సంబంధిత జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు, వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు ఇక్కడ నుండి హాస్టల్ ను తొలగించాలని కోరుతూ, అధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు తెలియజేశారు.

## ఇచ్చిన మాట నిలుపుకున్న ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** కురుమనగర్‌లో రేషన్ షాపు ప్రారంభం,ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఇక్కడి మూడు కాలనీ వాసులకు రేషన్ షాపును అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఉప్పల్ డివిజన్ లోని కురుమనగర్‌లో రేషన్ షాపును రజిత పరమేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. సర్దుబాటులో భాగంగా కురుమనగర్ లో రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇదే విధంగా డివిజన్ లోని అన్ని కాలనీలోని లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా రేషన్ షాపులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నవీన్ యాదవ్ ,గోవింద్ కుమార్ ,కుమార స్వామి , మాశెట్టి రాఘవేందర్ , హనుమంత్ రాంచందర్ , సుధాకర్ రెడ్డి , సత్యనారాయణ చారి , యాదగిరి ,మేడి సతీష్ , రవీందర్ ,అక్కు రవి ,శివ యాదవ్ ,రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లు సీజ్.. ఇద్దరు అరెస్టు



**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** ద పేట్ బషీరాబాద్: ఓ కన్స్ట్రక్షన్ సైట్‌లో ఉన్న లేబర్ క్యాంప్‌లో ఆకస్మిక తనిఖీలు చేసి గంజాయితో పాటుగా గంజాయి చాక్లెట్లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. పెట్ బషీరాబాద్‌లో ఉన్న కన్స్ట్రక్షన్ ప్రాంగణంలో ఉన్న లేబర్ క్యాంపులో గంజాయి సప్లై జరుగుతుందన్న సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున సమయంలో మేడ్చల్ ఎక్సైజ్ కుత్బుల్లాపూర్, డిస్టిక్ టాస్క్ ఫోర్స్ అధికారులు క్యాంపులో తనిఖీలు చేశారు. అక్కడ పనిచేస్తున్న రాజ్ కుమార్, విమల్ కుమార్‌ల వద్ద 750 గ్రాముల డ్రై గాంజా తో పాటుగా.. 2.2 కేజీల గంజాయి చాక్లెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వారిచ్చిన సమాచారం మేరకు నానక్‌రామ్‌గూడలో ఉంటున్న గంజాయి సప్లై దారిని నేహా ఇంట్లో కూడా తనిఖీలు చేశారు. అయితే అక్కడ ఏమీ లభ్యం కాలేదు. కాగా నేహా పరారీలో ఉన్నదని, నిందితులిద్దరిని అరెస్టు చేసి గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## పల్లె నుంచి పురస్కారం వరకు తుర్లపాటి జీవన సాఫల్య యాత్ర

## తెలుగు భాషారత్న పురస్కారం అందుకున్న తుర్లపాటి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిధిలోని అధికార తెలుగు భాషా సంఘం నుంచి "తెలుగు భాషా రత్న" జీవన సాఫల్య పురస్కారాన్ని ఫిబ్రవరి 5 (సోమవారం) ఆచార్య నాగార్జునా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో రచయిత, సీనియర్ జర్నలిస్ట్ తుర్లపాటి నాగభూషణ రావు అందుకున్నారు. పురస్కారానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తుర్లపాటి , తాను పుట్టింది ఓ కుగ్రామంలోనని. పల్లెలో కరెంట్ కూడా లేని రోజుల్లో పుట్టి, మిడిమిడి చదువులతో బుడి బుడి అడుగులు వేసిన తాను ఈ స్థాయికి ఎదగడం ఆనందంగా ఉన్నదన్నారు. ఈ అవార్డ్ ని తన జన్మభూమి ఐన అడవి రావులపాడు గ్రామానికి అంకితం చేస్తున్నానని చెప్పారు. యూనివర్శిటీ ఆఫ్ బొంబాయ్ లో ఎమ్మెస్సీ (బోటనీ) లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న తర్వాత తుర్లపాటి పత్రికా రచన పట్ల ఆశక్తి పెంచుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా జర్నలిజం ద్వారా దేశ, విదేశాల్లో తెలుగు భాషా వికాసానికి కృషి చేస్తున్నారు. మీడియాలో ఉన్న అన్ని రూపాల్లోనూ విశేషంగా వీరికి ప్రవేశముంది. సోషల్ మీడియా ద్వారా తెలుగు భాషకు ఎల్లలు లేవని చాటి చెబుతున్నారు. తుర్లపాటి వేలాది రచనలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. రేడియో ద్వారా అనేక ప్రసంగాలు, ప్రత్యేక కార్యక్రమాలతో పాటుగా వార్తలను కూడా శ్రోతలకు అందించారు. టివీ మీడియా ద్వారా వారి విశేష కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. తుర్లపాటి ఈనాడు ఆంధ్రప్రభ,ఆకాశవాణి వార్తా విభాగం, టివీ5, తరంగా ఎన్ ఆర్ ఐ రేడియో స్టేషన్, గ్రేట్ ఆంధ్రా, తెలుగు వన్ వంటి వెబ్ సైట్స్ లో పని చేశారు. ప్రస్తుతం ఛానెల్ 5ఏఎమ్ కి ఎడిటర్ గా ఉంటూ ఘంటసాల శతజయంతి సందర్భంగా వంద రోజులపాటు దేశ, విదేశీ గాయకులు , వక్తలతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. తుర్లపాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవార్డులు, రివార్డులు అందుకున్నారు, ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం కోసం వీరు వ్రాసిన "అదిగో హరివిల్లు" రూపకానికి జాతీయ ప్రతిభా పురస్కారం లభించింది. తుర్లపాటి వారి కృషితో టీవీ ఫైవ్ న్యూస్ ఛానల్ ప్రతిష్టాత్మక నంది అవార్డు, యునిసెఫ్ అవార్డులు అందుకుంది. నాటక రచనా రంగంలో కూడా వీరికి ప్రవేశం ఉంది. వీరు రచించిన నాటికల్లో కొన్నింటిని ఆకాశవాణి విజయవాడ కేంద్రం ప్రసారం చేసింది. ప్రస్తుతం యునైటెడ్ కింగ్ డమ్ లోని లండన్ కి దగ్గర్లో ఎక్కువకాలం ఉంటూ, వీలుచిక్కినప్పుడల్లా అక్కడి హిందూ సొసైటీ ద్వారా తెలుగులో ప్రసంగాలు ఇస్తున్నారు. రిటైర్ అయిన తర్వాత పరాశక్తి కృపతో ఆధ్యాత్మిక చింతనను పెంచుకుంటూ జీవితం కొనసాగిస్తున్నారు. తెలుగు భాష పట్ల ఎంతో మమకారం ఉన్న తుర్లపాటి భావవ్యక్తీకరణకు ఏ భాషైనా ఒక్కటే అన్న సూత్రాన్ని జీర్ణించుకున్న వ్యక్తి. వీరి వ్యాసాలు కొన్ని ఆంగ్లంలో అనువదించబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన వారు. 1957 జనవరి 26న అడవిరావులపాడు గ్రామంలో జన్మించారు. తుర్లపాటి మాతా పితామ హులు - స్వరాజ్యలక్ష్మి, వేంకట మల్లికార్జున వర ప్రసాదరావు వీరి సతీమణి శ్రీదేవి. వీరికి పుత్రుడు రాజేష్ కృష్ణ సాయి, కుమార్తె దివ్య శ్రావణి. ముగ్గురు మనవళ్లతో ఆనందకరమైన జీవనం గడుపుతున్నారు.

## మనుఫ్యాక్చరింగ్ ఎంటర్ప్రైజెస్, ఎంటర్ప్రైజెస్ అరెండరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ అందచేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి




**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం చర్లపల్లి డివిజన్ నాగార్జున నగర్ కాలనీ లో బుధవారం ఎంఎస్ఎంఈ (మాన్యుఫ్యాక్చరింగ్ ఎంటర్‌ప్రైజెస్, ఎంటర్ప్రైజెస్ రెండరింగ్ సేవలు) ఒక నెల ఫ్రీ కోర్స్ కింద 30 మంది మహిళలు డిజైనర్ బ్లౌజెస్ కోర్స్ నేర్పించి కోర్స్ పూర్తి చేసిన 30 మహిళలకు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి చేతుల మీదగా సర్టిఫికెట్ అందించటం జరిగింది. ఎమ్మెల్యే మాట్లడుతూ ఎంఎస్ఎంఈలు మన పొదుపులో అంతర్భాగం. భారత ప్రభుత్వం ఎంఎస్ఎంఈలకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది, ఎంఎస్ఎంఈలు ఉపాధి అవకాశాలు రుణాలు ఇస్తాయి. ఈ కార్యక్రమానికి అభయ అసోసియేషన్ ఫర్ ఎంప్లాయ్మెంట్ అఫ్ ఉమెన్ వారు ఆర్గనైజ్ చేయగా ఎంఎస్ఎంఈ(మాన్యుఫ్యాక్చరింగ్ ఎంటర్‌ప్రైజెస్ ఎంటర్‌ప్రైజెస్ రెండరింగ్ సేవలు)వారు సపోర్ట్ చెసారు. ఈ కార్యక్రమం లో నర్సింహ రెడ్డి, మహేష్ గౌడ్ సుమతి ఎంఎస్ఎంవిఈ హెడ్ ,ఉష అభయ ప్రెసిడెంట్ ,శేషు ఫౌండర్ ,పద్మా ,అపర్ణ ,ఇందిరా ,సుచిత్ర రెడ్డి ,తులసి ,అలివేణి ,భాను ,షకీలా ,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గోన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ..






**తెలంగాణ వీణ/ఉప్పల్:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , మహిళా విద్యార్థి , ఆటో యూనియన్ నేతలు పెద్ద ఎత్తున శు భాకాంక్షలు తెలియజేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి కుమారుడు చామకూర భద్ర రెడ్డి, 25 కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ప్రతినిధులు,అభ్యుదయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ భోగా ప్రకాష్, సిబ్బంది రాష్ట్ర నాయకులు బన్నాల ముదిరాజ్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వారి జన్మదిన సందర్భంగా అభ్యుదయ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారికి క్యారం బోర్డ్స్ ను అందజేశారు. సీనియర్ సిటిజన్స్ ఇటీవల వారికి భవనం కేటాయింపజేసిన సందర్భంగా వారి కోరిక మేరకు పుట్టిన రోజు సందర్భంగా క్యారం బోర్డ్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## సేవాలాల్ మహారాజ్ మందిరం పరిశీలన చేస్తున్న డిప్యూటీ మేయర్



**తెలంగాణ వీణ/బాచుపల్లి:** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ దివ్య మందిరాన్ని సందర్శించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బంజారా ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ , జగదంబ దేవి భవ్య మందిరం త్వరగా పూర్తి చేయాలంటూ స్థానిక కార్పొరేటర్ బాలాజీ నాయక్ మరియు బంజారా కమిటీ వారికి తెలియజేశారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుంది అని తెలిపారు.

## అధికారులతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి సమీక్ష సమావేశం



**తెలంగాణ వీణ/ఉప్పల్:** అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ఉప్పల్ నియోజకవర్గాన్ని రాష్ట్రం లోనే నంబర్ 1 నియోజక వర్గంగా తీర్చిదిద్దాలని ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఉప్పల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్ని విభాగాల సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్ లో వున్న పనులను వెంటనే పూర్తి చేయాలని, అధికారులు అందరూ తమ డివిజన్ల లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, చేతన హరీశ్, బండారి శ్రీవాణి వెంకట్రావు, ఉప్పల్ తహసిల్దార్ వెంకట నర్సింహా రెడ్డి, ట్రాఫిక్ సి ఐ నాగుల అశోక్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశాన్ని వెంటనే నిర్వహించండి

**- మేయర్‌కు సూచించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** నగర అభివృద్ధి జరగాలంటే కౌన్సిల్ సమావేశాలను తరచుగా నిర్వహించాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కౌన్సిల్ సమావేశం అంటేనే నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, చేపట్టాల్సిన కార్యక్రమాలను, ఇతర అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కౌన్సిల్ సమావేశాలు ఎంతో దోహదపడతాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2 నెలలు నిండక ముందే రెండోసారి అసెంబ్లీ సమావేశాలకు ఏర్పాట్లు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. కౌన్సిల్ సమావేశాలపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో రజిత రెడ్డి మాట్లాడారు. కౌన్సిల్ సమావేశాలను సకాలంలో ఏర్పాటు చేయకపోవడంతో జరుగుతున్న నష్టాలను, ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి రజిత పరమేశ్వర్ రెడ్డి గుర్తు చేయడం జరిగింది. కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేసేందుకు ఎందుకు భయపడుతున్నారంటూ సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారం చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించాలని సూచించడం జరిగింది.



## పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

**- దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలి**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** వృద్ధులు వితంతువులు దివ్యాంగులు ఒంటరి మహిళలు ఆసరా పెన్షన్లు ప్రతి నెల సరైన సమయంలో సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం 23వ వార్డు కూలీలైన్ లో ఆసరా పెన్షన్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మందులకు కనీస ఖర్చులకు చేతిలో చిల్లి గవ్వ లేక మానసికంగా బాధపడుతున్నారని పెండింగ్‌లో ఉన్న ఆసరా పెన్షన్లను తక్షణమే విడుదల చేయాలని, ఆసరా పెన్షన్లు ప్రతినెల 1వ తేదీ నుండి 10వ తేదీ లోపు అందించాలని ప్రభుత్వ పెద్దలకు అధికారులకు జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులైన పేదలందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు తక్షణమే ఇచ్చి పేదలందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వానికి అధికారులకు విన్నవించారు. ఆసరా పెన్షన్ లబ్ధిదారులు, వార్డు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** లక్ష్మీదేవపల్లి మండలం చాతకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హమాలీ కాలనీ బుధవారం రాజు దశదిన కార్యక్రమం జరిగింది. సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ (టిఎడియు) ఆధ్వర్యంలో జీవి మాల్ వారి ఆర్థిక సహాయంతో మేనేజర్ యూసఫ్ సమక్షంలో రాజు కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం యూనియన్ జిల్లా కో కన్వీనర్ మద్రి కృష్ణ మాట్లాడుతూ ఇంతటి సహాయాన్ని అందించిన జీవి మాల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు చింతపండు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ధర్మపురి నరేష్ మద్రి కృష్ణ లకావత్ రమేష్ ఎం మాధవరావు మాటేటి వెంకట్ చింతపండు శ్రీకర్ ఎస్కే జానీ తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక రహదారి భద్రత సమావేశం-2024




**తెలంగాణ వీణ/బాచుపల్లి:** బాచుపల్లి క్యాంపస్‌లోని డాక్టర్ రెడ్డి లాబొరేటరీస్‌లో వార్షిక రహదారి భద్రతసమావేశం- 2024 నిర్వహించబడింది. ముఖ్య అతిథిగా సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ హాజరయ్యారు.అదనపు డీసీపీ వేణు గోపాల్ రెడ్డి ఏసీపీ వెంకటయ్య కూకట్‌పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గురువయ్య ,టిటిఐ ఇంచార్జి, బి.కిరణ్ కుమార్, ఎస్‌హెచ్ఓ మియాపూర్ బి. కిరణ్ కుమార్ ట్రాఫిక్ పీ ఏస్ ఈ కార్యక్రమంలో మియాపూర్ టీఆర్‌పీఎస్ ఆర్ఐ అనిల్‌కుమార్,ఎస్ఐపీలు మల్లేశ్వరు,నవీన్ కుమార్, టీటీఐ సిబ్బంది పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాకే నకిరేకల్ రావాలి.. లేదంటే అడ్డుకుంటాం: ఓయూ కాంగ్రెస్ నేత వలిగొండ నరసింహ



**తెలంగాణ వీణ/ఓయూ:** బానిస బాల్క సుమన్ నకిరేకల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పి అడుగు పెట్టు లేకపోతే జరిగే పరిణామాలకు మా బాధ్యత కాదని, కాంగ్రెస్ సీనియర్ నేత వలిగొండ నరసింహ అన్నారు.బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట జరిగిన విలేఖరుల సమావేశంలో అయిన మాట్లాడుతూ. ఓయూ విద్యార్థులు యువత ఎంతోమంది ఆత్మ బలిదానాలు త్యాగాలతో ఏర్పడ్డ స్వరాష్ట్ర తెలంగాణలో వందలాదిమంది విద్యార్థుల త్యాగాల పునాదుల మీద ఎంపీ ఎమ్మెల్యేగా ఎన్నికై ఎదిగొచ్చి మూలాలను మరిచి విద్యార్థి నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోకుండా, దశాబ్ద కాలంగా నియామకాలు లేక వచ్చిన నోటిఫికేషన్ లు పేపర్ లీకేజీలు వాయిదాలతో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ సమాజం తీవ్ర మానసిక వేదన అనుభవిస్తే ఏనాడు స్పందించని నువ్వు, నీ తోటి విద్యార్థి ఉద్యమకారులు సహచరులు యూనివర్సిటీలలో రిక్రూట్మెంట్ జరిగితే ఏదైనా ఉద్యోగం పొందుతామని గత దశాబ్ద కాలంగా ఎదురుచూస్తూనే ఉన్నారు కానీ నీవు కెసిఆర్ కుటుంభం వద్ద బానిస ఉద్యోగం రాగానే వారిని మర్చిపోయావు, ఓ దళితుడువై ఉండి గత దశాబ్ద కాల స్వరాష్ట్ర కెసిఆర్ కుటుంబ పాలనలో సిరిసిల్ల నేరెళ్ల దళిత బాధితుల నుండి మొదలుకుంటే మరియమ్మ లాకప్ డెత్ వరకు మరెన్నో దళితులపై బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అరాచకాలపై ఎన్నడు స్పందించని బానిస బాల్క సుమన్ నువ్వు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థివి మా దళితుడివి అని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నాం అన్నారు. బానిస బాల్క సుమన్ దొర బొక్కలేస్తే దొర ఇంటి ముందుండి వారి కాపల పిచ్చి కుక్కలాగా ఇన్నాళ్లు మొరిగితే సహించాం ఇక ముందు సహించబోమంటూ హెచ్చరించారు. దశాబ్దాకాల స్వరాష్ట్ర పరిపాలనలో గోసపడి తీవ్ర మానసిక వేదనని అనుభవించిన విద్యార్థి నిరుద్యోగ యువత మరియు బడుగు బలహీన వర్గాల పక్షం నిలిచి అనునిత్యం దొర నియంతృత కుటుంబ పాలనపై అలుపెరుగని పోరాటం చేసి ప్రజా మద్దతుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడి గడీల పాలన నుండి తెలంగాణ ప్రజల్ని విముక్తి చేసి ప్రజాపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి పైన దుర్భాషలాడిన బానిస బాల్క సుమన్ ఖబర్దార్ నల్గొండ జిల్లాలో మీ బిఆర్ఎస్ పార్టీ దింపుడు కళ్లెం సభ, ఆ సభకు సంబంధించి పోరాటాల గడ్డ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జిగా నియామకం అయ్యావు నీలాంటి బానిసలకు పోరాటాల పురిటి గడ్డ నకేరకల్‌లో అడుగు పెట్టె అర్హత లేదు, దమ్ముంటే నకిరేకల్ నియోజకవర్గంలో అడుగుపెట్టి తిరిగి వెళ్లాలని సవాల్ చేస్తున్న అని ఆర్ట్స్ కాలేజీ వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు.కొండారెడ్డిపల్లి శేఖర్ పార్థు, సంజు ,శివాజీ ,సురేష్ మహేష్ ,శివ విద్యార్థులు పాల్గొన్నారు.


## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాలుగవ వార్షికోత్సవం



**తెలంగాణ వీణ/ఉప్పల్:** యూసుఫ్ గూడా లోని మహమూద్ ఫంక్షన్ హాల్ నందు డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాలుగో వార్షికోత్సవం ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన డి జె ఎఫ్ సభ్యులు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా విలేకరుల కొరికింది ఏమీ లేదని గత ప్రభుత్వం విలేకరులను పట్టించుకోలేదని అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సంఘ సేవకురాలు విరించి హాస్పిటల్ ఫౌండేషన్ చైర్మన్ కొంపెల్లి మాధవి లత మాట్లాడుతూ పోలీసులు లేకపోతే సమాజంలో అన్ని కోల్పోతామని జర్నలిస్ట్ వాడే అన్నం అనే ఒక ఆయుధంతో సమాజానికి ఎంతో సేవలు చేస్తున్నారని వారికి సహనము ఓర్పు లోకజ్ఞానంతో పాటు ప్రభుత్వాన్ని దిశా నిర్దేశాలు చేసే పరిజ్ఞానం కూడా ఉంటుందని అందుకే వారికి నమస్కరిస్తున్నారని అన్నారు, ఈ సందర్భంగా జర్నలిస్టుల కోసం విరంచి హాస్పిటల్స్ హెల్త్ కార్డు అందించడానికి ప్రయత్నం చేస్తున్నానని దానికి అందరి సహకారాలు కావాలన్నారు, ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి ఉద్యమ నాయకులు కోదండరాం, అలాగే కాంగ్రెస్ నాయకులు పి నవీన్ యాదవ్ ( చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు ) డి జె ఎఫ్ జాతీయ చూడు మనసాని కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి విశ్వనాథ్ ప్రధాన కార్యదర్శి ఎం గణేష్, డి జె ఎఫ్ కుటుంబ సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ద

## నిత్యం కార్మికులతోనే ఉంటా కార్మికులకు న్యాయం చేయడమే నా లక్ష్యం...

**- బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...**



**తెలంగాణ వీణ/కుత్బుల్లాపూర్:** నియోజకవర్గంలోని షాపూర్ నగర్ ఇండస్ట్రియల్ "శ్రీ రాణి బువ్వల్ ఇండస్ట్రీస్ మ్యానుఫ్యాక్చర్ ఆఫ్ ఫ్యాన్స్ ప్రైవేట్ లిమిటెడ్" సుభాష్ నగర్ కంపెనీలో స్వామి నాయుడు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరల రోజుల నుంచి కంపెనీలో పని చేసేవాడు కొన్ని అన్నివార్య కారణాలవల్ల వేరే పని ఉండటం వల్ల కంపెనీకి కొన్ని రోజులు రాలేకపోయాడు... కంపెనీ యజమాన్యంకి చెప్పకుండా డ్యూటీకి రాలేదని స్వామి నాయుడుని కంపెనీ నుంచి తీసేయడం జరిగింది... నవంబర్ నెల వేత్తనం 30వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగిన యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన బంధువుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే కార్మిక నాయకుడు రవి సింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యొక్క యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావాల్సిన నవంబర్ నెల వేత్తనం 30 వేల రూపాయలు ఇప్పించారు... వెంటనే కార్మికుడు స్వామి నాయుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి.మనోజ్ కుమార్.అనిల్ కుమార్.సుదర్శన్.జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలి



**తెలంగాణ వీణ/ఓయూ:** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి సుమారుగా 10,000 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపి ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో గేట్ దగ్గర రాస్తా రోక నిర్వహిస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి నల్లకుంట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ అల్ స్టేట్ యూనివర్సిటీ కన్వీనర్ జీవన్, గారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న సుమారుగా 10000 వేల కోట్ల ఫీజురియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చెయ్యాలని అంతేకాకుండా స్కాలర్‌షీప్ విద్యార్థుల భిక్ష కాదు అది విద్యార్థుల హక్కు అని, తెలంగాణ రాష్ట్రం లో స్కాలర్‌షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ లను ప్రభుత్వం విడుదల చెయ్యకుండా విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం అంటే పేద విద్యార్థులను విద్యకు దూరం చేయడమేనని తెలిపారు. రాష్ట్రంలో రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు రాక ప్రైవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాల యజమాన్యాలు విద్యార్థులను జలగలాగ పీడిస్తూ, మానసిక క్షోభకు గురిచేయడం కారణ ంగా తెలంగాణలో హైదరాబాద్ నడిబొడ్డున మిగతా జిల్లాల్లో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకో వడం జరిగింది. ఈ ఆత్మహత్య అన్నియు ప్రభుత్వాల హత్యలే అని స్పష్టం చేశారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వం రాగానే మొట్టమొదటగా స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తానని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి తన మొద్దునిద్ర వీడి విద్యార్థులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదలచేసి విద్యార్థులను చదువుకు దూరం కాకుండా చూడాలి, స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయకపోతే రానున్న రోజులలో సెక్రటేరియట్, ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడించైనా, ప్రభుత్వ మెడలు వంచైనా విద్యార్థులకు న్యాయం చేసేంతవరకు ఏబీవీపి పోరాడుతుందని తెలియజేస్తున్నాం. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటి మెంబర్స్ సుమన్ శంకర్, ఆలివేలి రాజు, ఓయూ ప్రెసిడెంట్ అశోక్, సెక్రెటరీ పరశురాం, కోటి ,ఓయూ వైస్ ప్రెసిడెంట్ సాయి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ హరిప్రసాద్ యూనివర్సిటీ నాయకులు శివ శంకర్ విష్ణు,చైతన్య,రాజేందర్,విద్యార్థినులు పాల్గొన్నారు.

## మీడియా వారికి ప్రత్యేక అభినందనలు



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడి మండలం రా కదిలి రా కార్యక్రమని విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు చింతలపూడి నియోజకవర్గం పరిశీలకులు కోళ్ల నాగేశ్వరావు,టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమం విజయవంతంగా చేసినందుకు అభినందనలు తెలిపేరు.మీడియా పాత్ర విలువైనది, వారి సపోర్ట్ మాకు ఎప్పటికి కావాలి.మొన్న జరిగిన సంఘటన మళ్లి జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటా.జిల్లా మీడియా వారికీ కూడా మన్నించమని కోరుకుంటున్నాము.మీడియా వారి మీద ఈగ వాలా కుండా చూసుకుంటాం. ఈ కార్యక్రమంలో సొంగ రోషన్, బొమ్మాజీ అనిల్ ఆకుమర్తి రామారావు, గోపాల్ యాదవ్,మాజీ టీడీపీ కన్వీనర్ ముత్తారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఘంటమురళి ప్రతి నాయకుడికి కార్యకర్తలులకి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపేరు.

## ఘట్కేసర్ ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం




**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ఎంపిడిఓ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల పొరం అధ్యక్షులు ఘట్కేసర్ మండల్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ సమావేశానికి ముఖ్యఅతిథిగా జెడ్పి చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రారెడ్డి హాజరుకాగా గ్రామాల్లో సమస్యలపై ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలకు మంచినీళ్లు అందే విధంగా అలాగే నాలాల రోడ్లు పార్కుల కబ్జాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు మండలంలో కరెంటు సమస్యలు కూడా ఎక్కువ అవుతుందని దాన్ని పరిష్కరించాలని తెలియజేశారు,ఎక్సైజ్ మండలంలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలలో డ్రగ్స్ గంజాయి ఎక్కువగా విద్యార్థులు దగ్గర రావడం పైన తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు అలాగే రెవెన్యూ వ్యవస్థ 58, 59 జీవో ప్రకారం ప్రజల వద్ద డబ్బులు కట్టించుకుని ఆ స్థలాలలో పేద ప్రజల ఇల్లు కట్టుకుంటే అధికారులు అక్రమంగా కూల్చి వేస్తున్నారని దీనిపైన ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సమావేశము లో వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ ఎంపీడీవో అరుణారెడ్డి ఎంపిటిసిలు బొడ్డు వినోద నాగార్జున్ గటగల్ల రవి నీరుడు రామారావు పులకంటి భాస్కర్ రెడ్డి కొమిడీ శోభ దామోదర్ రెడ్డి కందుల సరళ కుమార్ మల్లిపెద్ది వెంకట్ రామ్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు ఎక్బాల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 'దిశ' రిపోర్టర్‌ను బెదిరించిన వ్యక్తిపై ఘట్కేసర్ పీఎస్లో ఫిర్యాదు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీకి చెందిన 'దిశ' రిపోర్టర్ ను బెదిరింపు కాల్ చేసిన బి ఆర్ ఎస్ నాయకుడు గోవింద్ పై బుధవారం ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదైంది. దిశపత్రిక మేడ్చల్ జిల్లా ప్రతినిధి కల్లేపల్లి రవిచంద్ర సమక్షంలో ఫీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మశ్చేందర్ రెడ్డి ,బీఎస్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్, పీర్జాదిగూడ సిపిఐ కార్యదర్శి, ఘట్కేసర్ సిపిఐ మండల కార్యదర్శి ఈశ్వర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి అన్వర్, ఘట్కేసర్ మండల కార్యదర్శి మహేష్, కిషన్ నాయకులు శివ సుమన్ తదితరులు ఘట్కేసర్ సీఐ గోవర్ధనగిరికి ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్రికా విలేకరులు ప్రభుత్వానికి ప్రజల మధ్య వారదుల లాంటి వారిని పత్రిక విలేకరులపై దాడులు చేయడం బెదిరింపుల కు గురి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. అన్నోజిగూడ 3/1 సర్వేనెంబర్ లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన విషయం తెలిసిందే. కూల్చివేతలకు దిశ పత్రికలో వచ్చిన కథనాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకుడు గోవింద్ దిశ పత్రిక విలేకరిని చంపేస్తానని బెదిరించడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ భూముల ఆక్రమణకు ప్రోత్సహించడం ఇంకా తామ ప్రభుత్వం లోనే ఉన్నట్లుగా భ్రమ పడడం సిగ్గుచేటని విమర్శించారు. పత్రికా విలేకరులపై ఎవరు దాడికి పాల్పడిన అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మేడిపల్లి, ఉప్పల్, మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడు ఫార్మాట్లలో నంబర్ 1.. తొలి ఆసియా క్రికెటర్లుగా కోహ్లీ, బుమ్రా



భారత క్రికెటర్లు విరాట్ కోహ్లీ, స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రా అరుదైన ఘనత సాధించారు. అన్ని ఫార్మాట్లలో నంబర్ 1 ర్యాంక్ సాధించిన తొలి ఆసియా ఆటగాళ్లుగా రికార్డు సృష్టించారు. ఐసీసీ బుధవారం ప్రకటించిన టెస్టు బౌలర్ ర్యాంకింగ్స్‌లో బుమ్రా నంబర్ 1 స్థానానికి చేరాడు.దాంతో, కోహ్లీ తర్వాత టెస్టులు, వన్డేలు, టీ20ల్లో టాప్ ర్యాంక్ దక్కించికున్న తొలి భారత ఆటగాడిగా బుమ్రా నిలిచాడు. అంతేకాదు టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్న తొలి భారత పేసర్‌గా బుమ్రా చరిత్ర సృష్టించాడు. వైజాగ్ టెస్టులో సంచలన బౌలింగ్ ప్రదర్శనతో క్రికెట్ దిగ్గజాల ప్రశంసలందుకున్న ఈ మొదటిసారి ఫస్ట్ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు.

# మూడో స్థానానికి టీమిండియా

**దుబాయి:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో టీమిండియా మూడో స్థానానికి పడిపోయింది. సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో ఘన విజయం సాధించిన న్యూజిలాండ్‌లో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. ఇప్పటి వరకు అగ్రస్థానంలో కొనసాగిన ఆస్ట్రేలియా రెండో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. న్యూజిలాండ్ 66.66 శాతంతో టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆస్ట్రేలియా 55.00 శాతంతో రెండో స్థానానికి పరిమితమైంది. విండీస్ చేతిలో ఓటమి పాలు కావడం ఆస్ట్రేలియాకు ప్రతికూలంగా మారింది.మరోవైపు ఇంగ్లండ్‌తో హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ఎదురైన ఓటమి టీమిండియాపై కూడా ప్రభావం చూపింది. ఈ ఓటమి ప్రభావం భారత డబ్లూటిసి పాయింట్లపై పడింది. ప్రస్తుతం భారత్ 52.77 శాంతో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంగ్లండ్‌తో జరిగే మిగిలిన మూడు టెస్టుల్లో విజయం సాధిస్తేనే భారత్‌కు



ఫైనల్ అవకాశాలు మెరుగ్గా ఉంటాయి. కాగా, బంగ్లాదేశ్ నాలుగో, పాకిస్తాన్ ఐదో స్థానంలో కొనసాగుతున్నాయి.

# విజృంభించిన జేమీసన్.. దక్షిణాఫ్రికాపై కివీస్ రికార్డు విజయం



సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టులో న్యూజిలాండ్ సూపర్ విక్టరీ కొట్టింది. 281 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. సుదీర్ఘ ఫార్మాట్‌లో సఫారీలపై కివీస్‌కు ఇదే పెద్ద విజయం కావడం గమనార్హం. 1994లో జొహన్నెస్‌బర్గ్‌లో జరిగిన టెస్టులో కివీస్ 137 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించింది. 528 పరుగుల భారీ ఛేదనలో ఆల్‌రౌండర్ కైలీ జేమీసన్ నాలుగు వికెట్లు తీసి దక్షిణాఫ్రికాను ఓటమి అంచుల్లోకి నెట్టాడు.దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో డేవిడ్ బెడింగన్(87) ఒక్కడే హాఫ్ సెంచరీతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. శాంట్నర్ చివరి వికెట్ తీయడంతో 247 పరుగుల వద్ద సఫారీ జట్టు ఇన్నింగ్స్ ముగిసింది. డబుల్ సెంచరీతో చెలరేగిన యువ ఓపెనర్ రచిన్ రవీంద్ర(240)కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ విజయంతో కివీస్ రెండు టెస్టుల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

## ఐపీఎల్ సమీపిస్తున్న వేళ.. దేవరీ మా ఆలయంలో ధోనీ ప్రత్యేక పూజలు..

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు సారథి ఎంఎస్ ధోనీ రాంచీలోని పవిత్ర దేవరీ మా ఆలయాన్ని సందర్శించాడు. అభిమానుల మధ్య క్యూ లైన్‌లో నిల్చొని మరీ.. అమ్మవారిని దర్శించుకున్నాడు. దేవరీ మా ఆలయంలోని దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశాడు. దర్శనానంతరం అర్చకులు ధోనీని ఆశీర్వదించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయంలో ధోనీని చూసిన అభిమానులు సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. ధోనీ.. దేవరీ మా ఆలయాన్ని సందర్శించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.



## ఒకే టెస్టులో రెండు సెంచరీలు.. అరుదైన క్లబ్‌లో ఆరుగురు భారత క్రికెటర్లు

**స్వ**దేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో కేన్ విలియమ్సన్ శతకాల మోత మోగిస్తున్నాడు. బే ఓవల్‌లో జరిగిన మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన విలియమ్సన్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ వంద కొట్టాడు. తద్వారా ఒకే టెస్టులో రెండు సెంచరీలు బాదిన ఐదో న్యూజిలాండ్ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. విలియమ్సన్ కంటే ముందు గ్లెన్ టర్నర్, హెూవర్త్, ఆండ్రూ జోన్స్, పీటర్ ఫుల్టన్‌లు ఈ ఫీట్ సాధించారు. ఇతర జట్లలో కూడా ఒకే టెస్టు శతకాలు బాదిన క్రికెటర్లు చాలామందే ఉన్నారు.టీమిండియా విషయానికొస్తే.. ఆరుగురు క్రికెటర్లు రెండు



ఇన్నింగ్స్‌ల్లో మూడంకెల స్కోర్ చేశారు. లెజెండరీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఏకంగా మూడుసార్లు ఈ ఫీట్ నమోదు చేయగా.. మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్ రెండుసార్లు డబుల్ ధమాకా మోగించాడు. విజయ్ హజారే, విరాట్ కోహ్లీ, అజింక్యా రహానే, రోహిత్ శర్మలు ఒకే టెస్టులో రెండు శతకాలతో ఈ క్లబ్‌లో స్థానం సంపాదించారు.

## వాషింగ్టన్ ఫ్రీడమ్ హెడ్‌కోచ్‌గా పాంటింగ్.. అమెరికా క్రికెట్‌ను మార్చేస్తాడా..?



అమెరికా టీ20లీగ్ రెండో సీజన్‌కు ముందు వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టు కొత్త హెడ్‌కోచ్‌ను నియమించింది. ఊహించినట్టుగానే ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు రికీ పాంటింగ్‌కు కోచింగ్ బాధ్యతలు అప్పగించింది. దాంతో, ఈ లెజెండరీ క్రికెటర్ గ్రెగ్ షిప్పెర్డ్ స్థానాన్ని భర్తీ చేయనున్నాడు. 'కోచ్‌గా పాంటింగ్ నియామకం అమెరికా క్రికెట్‌లో ఇదొక గొప్ప అడుగు' అంటూ మంగళవారం వాషింగ్టన్ ఫ్రీడమ్ మేనేజ్‌మెంట్ ఒక ప్రకటన విడుదల చేసింది.అమెరికాలో క్రికెట్ వేగంగా అభివృద్ధి చెందుతోంది. వాషింగ్టన్ ఫ్రాంఛైజీతో కలిసి పనిచేసేందుకు ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని పాంటింగ్ వెల్లడించాడు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్‌గా ఉన్న పాంటింగ్ వాషింగ్టన్ జట్టుకు సేవలందించనున్నాడు.

## పంత్ పునరాగమనం.. ఢిల్లీ హెడ్‌కోచ్ ఏం అన్నాడంటే..?

భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ పునరాగమనానికి సిద్ధమవుతున్నాడు. కారు యాక్సిడెంట్ కారణంగా ఏడాదికి పైగా ఆటకు దూరమైన ఈ డాషింగ్ బ్యాటర్ ఐపీఎల్ 17వ సీజన్‌తో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. అయితే.. పంత్ అన్ని మ్యాచ్‌లు ఆడుతాడా? లేదా? అనే అనుమానం అందరిలో నెలకొంది. ఐపీఎల్ 2024 ఎడిషన్‌కు మరో నెల రోజులే ఉండడంతో.. ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్‌కోచ్ రికీ పాంటింగ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పాడు. పంత్ 17వ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడుతాడని స్పష్టం చేశాడు.'పంత్ ఒక డైనమిక్ ప్లేయర్. ఈసారి ఢిల్లీ కెప్టెన్ అతడే. గత సీజన్‌లో మేము అతడిని ఎంతో మిస్ అయ్యాం. పంత్ కూడా 17వ సీజన్‌లో ఆడేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాడు. అయితే.. అతడు మునపటిలా ఆడుతాడా? లేదా? అనేది ఇప్పుడే చెప్పలేం. సోషల్ మీడియాలో




అతడి వర్కవుట్ వీడియోలు చూస్తే.. వేగంగా పరుగెడుతున్నాడు. ఫిట్‌గా కనిపిస్తున్నాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసుందుకు సిద్ధంగా ఉన్నానని మాతో చెప్పాడు. మరోవైపు మెగా టోర్నీలో మా తొలి మ్యాచ్‌కు ఆరు వారాలే టైమ్ ఉంది. అందుకని ఈసారి వికెట్ కీపింగ్ అతడే చేస్తాడా? అనేది కూడా త్వరలోనే వెల్లడిస్తాం' అని పాంటింగ్ తెలిపాడు.

# నేను రాజకీయాల్లోకి రావడంలేదు: విశాల్




**చెన్నై:** బుధవారం విశాల్ తన అభిమాన సంఘం విశాల్ మక్కల్ నల ఇయక్క నేతలతో సమావేశం కావడంతో ఆయన పార్టీ పెడుతున్నారని వార్తలు హల్‌చల్ చేశాయి. దీంతో తాను మాత్రం రాజకీయాల్లో రావడంలేదని విశాల్ స్పష్టం చేశాడు. ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడమే తన లక్ష్యమని, తరువాత జిల్లాల వారీగా, నియోజకవర్గాల వారీగా ప్రజా సంక్షేమాన్ని ఉద్యమ రూపంలోకి తీసుకొస్తానని పేర్కొన్నారు. దేవి ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం నిరుపేద విద్యార్థులకు సహాయం చేస్తున్నామని, పేద రైతులను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.షూటింగ్ జరిగిన ప్రదేశాలలో సరైన సదుపాయాలు లేకపోతే వాటిని తెలుసుకొని పరిష్కరించానని వివరణ ఇచ్చాడు. తాను చేస్తున్న సేవ కార్యక్రమాల ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని ఎప్పుడు అనుకోలేదని విశాల్ తెలిపారు. తమిళ ప్రజలు కోరుకుంటే భవిష్యత్‌లో జనాల కోసం రాజకీయాల్లోకి రావడానికి సిద్ధంగా ఉన్నానని తన ఎక్స్ ట్విట్టర్‌లో విశాల్ ఓ లేఖ విడుదల చేశారు. ఇప్పటికే స్టార్ హీరో దళపతి విజయ్ తమిళగ వెట్రి కజగం పేరుతో కొత్త రాజకీయ పార్టీ పెట్టిన విషయం తెలిసిందే.

# సిద్దు జొన్నలగడ్డ బర్త్‌డే స్పెషల్.. 'టిల్లు 2' నుంచి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్




టాలీవుడ్ యువ హీరో సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటించిన డీజే టిల్లు ఏ రేంజ్‌లో బాక్సాఫీస్‌ను షేక్ చేసిందో తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సీక్వెల్‌గా వస్తున్న తాజా చిత్రం టిల్లు 2. డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. నేడు సిద్దు జొన్నలగడ్డ పుట్టినరోజు. ఈ సందర్భంగా స్టార్ బాయ్ సిద్దుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్.ఈ మూవీ నుంచి నేడు సాయంత్రం స్టార్ బాయ్ సిద్దు బర్త్‌డే గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇక ఈ సినిమాను సితార ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశి తెరకెక్కిస్తున్నారు. సిద్దు జొన్నల గడ్డ, అనుపమ పరమేశ్వరన్ ట్యాక్సీలో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న పోస్టర్ ఇప్పటికే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌తో అసోసియేట్ అవుతూ తెరకెక్కిస్తోన్న ఈ సినిమాకు రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నాడు.

## కీర్తి సురేష్ బాలీవుడ్ డెబ్యూ.. వరుణ్ ధావన్ 'బేబీజాన్' రిలీజ్ డేట్ ఫిక్స్!



బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం బేబీజాన్. ఈ సినిమాలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్, వామిక గబ్బి కథనాయికలుగా నటిస్తుండగా.. కోలీవుడ్ దర్శకుడు కాలీస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇక ఈ సినిమాను జవాన్ దర్శకుడు అట్లీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మరో అప్‌డేట్ ఇచ్చారు.ఈ మూవీ విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను మే 31 2024 ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్ర యూనిటి ప్రకటించారు. దీనితో పాటు కొత్త పోస్టర్ పంచుకున్నారు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు థమన్ సంగీతం అందించనుండగా.. సినీ1స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియఅట్లీ (అట్లీ సతీమణి) సంయుక్తంగా నిర్మిస్తుంది.

# మరోసారి రాజమౌళిని ప్రశంసల్లో ముంచెత్తిన 'అవతార్' దర్శకుడు

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. ఈ చిత్రం ఇప్పటికే ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డును కూడా అందుకుంది. ఇక ఈ సినిమాపై హాలీవుడ్ దర్శకులు సైతం ఫిదా అయిన విషయం తెలిసిందే. అవతార్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ అయితే 'ఆర్ఆర్ఆర్' సినిమా రెండు సార్లు చూశానంటూ ఆస్కార్ ఈవెంట్‌లో కూడా ప్రకటించాడు. ఇదిలావుంటే.. తాజాగా మరోసారి రాజమౌళిపై ప్రశంసలు కురిపించాడు జేమ్స్ కామెరూన్.హాలీవుడ్ ప్రతిష్టాత్మక 51వ సాటర్న్ అవార్డుల వేడుకలో పాల్గొన్న జేమ్స్ కామెరూన్ రాజమౌళిని మరోసారి అభినందించారు. ఈ ఈవెంట్‌లో రిపోర్టర్ మీరు ఎవరిని చూసి స్ఫూర్తిని పొందుతుంటారు అని కామెరూన్‌ను ప్రశ్నించగా.. తాను ఒక్కో సందర్భంలో ఒక్కొక్కరి నుంచి స్ఫూర్తి పొందుతాను. స్పీల్ బర్గ్ ని చూసుకుంటే ఆయన పని ఎప్పుడు కొత్తగా అనిపిస్తుంటుంది. అలాగే కొత్తగా వస్తున్న దర్శకులకు వస్తున్న ఆలోచనలు నాకెందుకు రావడం లేదు అని బాధపడుతుంటా.. ఈ మధ్య ఆర్ఆర్ఆర్ సినిమా చూశా చాలా అద్భుతంగా అనిపించింది. రాజమౌళి సూపర్‌గా తీశాడు. ఇండియన్ సినిమా వరల్డ్ వైడ్ గా సత్తా చాటడం గొప్ప విషయం




అని కామెరూన్ వెల్లడించారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## రామ్ చరణ్‌తో నటించే ఛాన్స్.. 'ఆర్‌సీ16' కోసం బుచ్చిబాబు ఇంట్రెస్టింగ్ వీడియో!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన' డైరెక్టర్ బుచ్చిబాబు సాన కలయికలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నారు. ఇక 'ఆర్‌సీ 16' అని వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రలో జరిగే క్రీడా నేపథ్యంలో రానుంది. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటుండగా.. తాజాగా ఈ మూవీలో నటించేందుకు ఆసక్తి ఉన్నవారికి క్రేజీ అప్‌డేట్ ఇచ్చాడు దర్శకుడు బుచ్చిబాబు సాన.ఈ సినిమా ఉత్తరాంధ్ర ప్రాంత కథ కావడంతో.. ఆ ప్రాంతానికి చెందిన ఔత్సాహిక నటీనటుల అవసరం ఈ సినిమాకు ఉంది. అందుకే.. ఉత్తరాంధ్ర భాష అనర్గళంగా మాట్లాడగల నటీనటులకోసం 'ఆర్‌సీ16' టీమ్ టాలెంట్ హంట్ నిర్వహించనున్నట్లు దర్శకుడు బుచ్చిబాబు సాన తెలిపాడు. ఇక విజయనగరం, సాలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఫిబ్రవరి 07 నుంచి 17వ తేదీ వరకూ ఆడిషన్స్ నిర్వహిస్తామని చిత్రబృందం తెలిపింది. ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్రకు చెందినవారు.. నటనపై ఇంట్రెస్ట్ ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని బుచ్చిబాబు సాన వెల్లడించాడు.

## 'ఓజి' వచ్చేది అప్పుడే..

పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ హీరోగా ప్రియాంక మోహన్ హీరోయిన్ గా సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా మూవీ ఓజి. ఈ మూవీని డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డివివి దానయ్య భారీ స్థాయిలో నిర్మిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే చాలావరకు షూటింగ్ జరుపుకున్న ఈ మూవీని సెప్టెంబర్ 27న గ్రాండ్ గా ఆడియన్స్ ముందుకి తీసుకురానున్నట్లు మేకర్స్ ఒక పోస్టర్ ద్వారా అధికారికంగా ప్రకటించారు.సరిగ్గా పదకొండేళ్ల క్రితం అనగా 2013 సెప్టెంబర్ 27న విడుదలైన పవన్ కళ్యాణ్ హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కించిన అత్తారింటికి దారేది మూవీ అతి పెద్ద విజయం అందుకోవడం జరిగింది.




రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/
91 90525 22626
91 98485 99616



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written